విజయనగరం విశాలాంధ్ర పార్వతీపురం మన్యం

గురువారం 14, మార్చి 2024 6

అభ్యర్థుల ప్రతీ ఖర్చును లెక్కిస్తాం : కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం : ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ప్రతి ఖర్చును లెక్కిస్తామని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం తన ఛాంబర్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఓట్ల జాబితా సవరణలో భాగంగా, ఈ వారంలో వచ్చిన దరఖాస్తులు, ఫిర్యాదులు, తొలగింపులు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అభ్యర్థుల ఖర్చులకు సంబంధించి పాటించాల్సిన నియమ నిబంధనలను ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. అభ్యర్థులు చేసే ప్రతి ఖర్చును లెక్కించడం జరుగుతుందని చెప్పారు. దీని కోసం ప్రత్యేక బృందాలను కూడా నియమించామని, వీడియో రికార్డింగ్ కూడా చేస్తామని తెలిపారు. ఖర్చులకు సంబంధించిన అంశాలను వివరించారు. యాంప్లిఫయ్యర్లు, వాహనాలు, సమావేశ మందిరాలు, మైక్ సెట్లు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, రాలీ నిర్వహణకు అయ్యే ఖర్చు తదితర వివరాలను వెల్లడించారు. మార్కెట్లో ఉన్న ధరల ఆధారంగానే వీటిని నిర్ణయించడం జరిగిందని, ఈ ధరలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని రాజకీయ పార్టీలను కోరారు. కౌంటింగ్ సెంటర్ల ఏర్పాటుపై రాజకీయ పార్టీల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, వ్యయ నోడల్ ఆఫీసర్ అరుణకుమారి, ఇఆర్వోలు, తాసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దారులు, ఎన్నికల సూపరింటెండెంట్ ప్రభాకర్, సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు రొంగలి పోతన్న, శ్రీనివాసరెడ్డి, నరసింహారావు, రెడ్డి శంకర్రావు, సోములు తదితరులు పాల్గొన్నారు.

సిర్లి రాజు కుటుంబాన్ని దళిత సంఘాల జేఏసీ నాయకుల పరామర్శ

విశాలాంధ్ర-వంగర: మండలంలోని సంగాం గ్రామానికి చెందిన సిర్లి బంగారమ్మ (చిన్నమ్మ) (86) ఇటీవల మృతి చెందడంతో ఆమె కుమారులు సిర్లి రాజు (ఆర్.ఎం.పి), సిర్లి వెంకయ్య కుటుంబాలను దళిత సంఘాల జేఏసీ నాయకులు పరామర్శించారు. మంగళవారం మజ్జి గణపతి, మజ్జి గణపతి రావు, చిత్తిరి గంగులు, దర్రు రాంబాబు తిర్లంగి సింహాచలం సంగాం గ్రామానికి వెళ్లి పరామర్శించి సానుభూతి తెలిపారు. మృతిచెందిన బంగారమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వంగర మండలానికి చెందిన పలువురు దళితులు పాల్గొన్నారు

మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

22 కంపెనీలలో 391మంది ఎంపికలు

విశాలాంధ్ర-జామి: మండలంలోని భీమసింగి శ్రీ బాలాజీ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో బుధవారం ఎపి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహించిన మెగా జాబ్ మేళాకు నిరుద్యోగులనుంచి విశేష స్పందన లభించింది. 22 బహుళ జాతి కంపెనీలు ఈజాబ్ మేళాలలో పాల్గొని ఉద్యోగ నియామకాలను చేపట్టాయి. వివిద ప్రాంతాలనుంచి మొత్తం 745మంది నిరుద్యోగులు ఈమేళాలో పాల్గొన్నారు. వారిలో ఆయా కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూ ద్వారా 391మందిని నియమిం చినట్లుగా తెలిపారు. అలాగే మరో 37మంది అభ్యర్థులను తదుపరి రౌండ్‌కు ఎంపిక చేసారు. ఈ కార్యక్రమాన్ని నైపుణ్యాభివృద్ధి అధికారి డా.ఎన్. గోవిందరావు, జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి భాస్కర్‌రావులు నిర్వహించారు. ఈకార్యక్రమానికి కళాశాల డైరక్టర్ కె. వెంకటరావు హాజరై పర్యవేక్షణ చేసారు.

అభివృద్ధి పనులకు రాజాం వైసిపి అభ్యర్థి డా॥ రాజేష్ శంకుస్థాపన

విశాలాంధ్ర-రాజాం: రాజాం పట్టణంలో బుధవారం పలు అభివృద్ధి పనులకు నియోజకవర్గ సమన్వయకర్త ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ శంకుస్థాపన చేసారు. సీఎం జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. ఓటమి భయంతోనే ప్రతిపక్షాలు అవాకులు చవాకులు మాట్లాడు తున్నారని రాజేష్ అన్నారు. రాజాం పట్టణ పరిధిలో గల లచ్చయ్యపేట కాలువల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. పట్టణంలో పనులు ప్రారంభించారు. వైసీపీ పట్టణ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, నల్ల శ్రీనివాసరావు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇండియా కూటమిని గెలిపించండి

మోడీ ఓటమి తోనే దేశానికి భవిష్యత్తు

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ నాగభూషణం

విశాలాంధ్ర-రాజాం: సిపిఐ రాజాం నియోజకవర్గ కార్యవర్గ సమావేశం స్థానిక సిపిఐ ఆఫీసులో నిర్వహించుకోవడం. అనంతరం మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ .నాగభూషణం నియోజకవర్గ కార్యదర్శి ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో మతోన్మాద బిజెపితో పొత్తు పెట్టుకున్న పార్టీలకు, వైసీపీకి వ్యతిరేకంగా ఇండియా కూటమిలో ఉన్న సిపిఐ,సిపిఎం, కాంగ్రెస్ తదితర పార్టీలకు మద్దతు తెలపాలని ప్రజలను కోరారు భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు చేసిందని. రాబోయే ఎన్నికల్లో సిపిఐ పోటీ చేసే స్థానాల్లో విజయం సాధించేందుకు ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు కేంద్రం పోలవరం ప్రాజెక్టు, రాజధాని నిర్మాణాలకు నిధులు మంజూరు చేయకుండా మోసగించి రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, విభజన హామీలను గాలికి వదిలేసి ఆంధ్ర ప్రజలను మోసం చేశారని గుర్తు చేశారు రాజం నియోజకవర్గం లో ఎటువంటి ఒక్క అభివృద్ధి పని కూడా నోచుకోకుండా పట్టణంలో రోడ్లు వేయమని సిపిఐగా పలుమార్లు ప్రజా అధికారుల దగ్గర దృష్టికి తీసుకువెళ్లిన కనీస స్పందించకపోవడం నియోజవర్గ ప్రజలను మోసం చేయడమేనని అన్నారు వచ్చే స్థానిక ఎన్నికల్లో వారికి బుద్ధి చెప్పి ఇండియా కూటమి మద్దతు ఇచ్చే అభ్యర్థులను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శులు ఎన్ .కనకరాజు వై. కృష్ణ ఏఐఎస్ఎఫ్ నాయకులు బి.దుర్గ తదితరులు పాల్గొన్నారు.

విమానాశ్రయ భూమి చదును పనులతో ప్రత్యక్ష నరకం చవిచూస్తున్న స్థానికులు!

పనులు సరే... శమిధులయ్యేలావున్నాం...

దుమ్మూ, ధూళి బారిన పడుతున్నామని స్థానికుల గగ్గోలు

విశాలాంధ్ర-భోగాపురం: విమానాశ్రయ నిర్మాణంతో భోగాపురం మండలానికి అంతర్జాతీయ గుర్తింపు రావడం దేముదెరుగు, ప్రస్తుతం విమానాశ్రయం చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు ప్రత్యక్ష నరకాన్ని అనుభవిస్తున్నారు. ప్రస్తుతం విమానాశ్రయ నిర్మాణానికి భూమి చదును పనులు చేస్తున్నారు. దీని మూలంగా విపరీతంగా ధూళి చుట్టు ప్రక్కల గ్రామాలపై పడి వాయు కాలుష్యం ఏర్పడు తుంది. కనీసం రోడ్డు మీద నడవ లేకపోతున్నమని, ఇంట్లోకి ధూళి రావడం వల్ల భోజనం కూడా చేయలేకపోతున్నామని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా గూడెపువలస గ్రామస్తులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. మట్టిపనులు చేపట్టేటప్పుడు భూమిని నీటితో తడిపి పనులు చేసుకోవాలె తప్ప ఇలా పద్ధతి లేకుండా అందరినీ ఇబ్బంది పెడు తున్నా రని ప్రజలు అంటున్నారు. చిన్న పిల్లలకు,వృద్దులకు దగ్గు,హృద్రోగ సమ స్యలు ప్రారంభమయ్యాయని స్థానికులు అంటున్నారు.ఇది ఇలాగే సాగితే మరో వారం రోజుల్లో శ్వాసకోశ సంబంధ వ్యాధులు ప్రబలి విమానాశ్ర నిర్మాణానికి మేము బలయ్యేటట్టు ఉన్నామని ఆక్రోశం చెందు తున్నారు. దీనిపై అధికారులు, నాయకులు స్పందించి తక్షణమే క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రత్యక్షంగా పరిశీలించి స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని కోరుతున్నారు.

కాలుష్యం లేకుండా కంపెనీ నిర్మించండి

విశాలాంధ్ర-కొత్తవలస: మండలంలోని కంటకాపల్లి, చిన్నిపాలెం గ్రామాల్లో సుమారు 73 ఎకరాల్లో 685 కోట్లలతో నిర్మించబోతున్న అల్ట్రా టెక్ సిమ్మెంటు కర్మాగారానికి పజలనుండి మిశ్రమ స్పందన లభించింది.బుదవారం దన్నిన పేట వద్ద డిఆర్వో ఎస్. డి.అనిత ఆధ్వ ర్యంలో జరిపిన ప్రజాభిప్రాయ సేకరణలో కాలుష్యానికి వ్యతిరేకంగా గళం వినిపించారు. శారద, జిందాల్,స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా, మహామాయ వంటి కంపెనీలు వదులుతున్న కాలుష్యం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పశువులు, పక్షులు, కోళ్లు, మేకలు గొర్రెలు వంటి మూగ జీవాల బ్రతకలేని స్థితి ఏర్పడిందని స్థానిక నేతలు ఎల్. సూర్యనారాయణ, సత్యనారాయణ, రమణ తదితరులు అదికారుల దృష్టికి తీసుకొచ్చారు. సిమ్మెంటు ఫ్యాక్టరీకి వ్యతిరేకత కాదని, పొల్యూషన్ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు పొల్యూషన్‌కి లోబడి కంపెనీ ఏర్పాటుచేస్తామని యాజమాన్యం తెలిపింది. కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ ఇంజినీర్ బి.బి. సరిత, వివిద గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

పిఎసిఎస్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

పిఎసిఎస్ ఎంప్లాయిస్ గౌరవాధ్యక్షులు పి కామేశ్వరరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఎన్నో ఏళ్లుగా సహకార బ్యాంకులలో పనిచేస్తున్న పీఏసీఎస్ కార్మికుల సమ స్యలను పరిష్కరించాలని యూని యన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పి.కామేశ్వ రరావు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక కేంద్ర సహకార బ్యాంకు వద్ద పిఎసిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పి కామేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి విజయనగరం జిల్లాలోని 94 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు చెందిన 300మంది ఉద్యోగులు గత 4 నెలలుగా తమ సమస్యలను పలు దఫాలు గా జిల్లా సహకార అధికారులకు తెలియజేసినా,ఉద్యమాలు చేసినా పట్టించు కోకపోవడం అన్యాయమన్నారు. దీనిపై గత నెలలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సిఇవోకు,జిల్లా సహకార అధికారికి వినతిపత్రం. కూడా అందజేసేమని తెలిపారు..అన్ని సంఘాలలో ఉద్యోగులకు పెండింగ్ జీతాలు చెల్లించాలని, డిసిసిబి కాకుండా పిఎసిఎస్ ల ద్వారా రుణాలను మంజూరు చేయాలని, డిసిసిబి ల మాదిరిగా నే పిఎసిఎస్ లను కంప్యూటరీకరణ చేయాలని, 138.38 డిఎ తక్షణమే అమలు చేయా లని,2019 మార్చి 1తరువాత చేరిన ఉద్యోగుల ను క్రమబద్దీకరించాలనే 12 డిమాండ్లను వినతిపత్రంలో తెలపామన్నారు. ఇప్పటికే ఈనెల 4 నుంచి దశల వారీ ఆందోళన చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం స్పందించకపోతే తమ ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు ఆర్ సత్యారావు, ప్రధాన కార్యదర్శి బి రాము నాయుడు, పిఎసిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీలో ఎంపీపీ, నేతలను దుర్భాషలాడిన స్థానిక నేత రెహ్మాన్

- బాటిల్‌తో కొట్టిన ఎంపీపీ
- జెడ్పీటీసీ వెంకటలక్ష్మికి తగిలిన రెహ్మాన్ విసిరిన బాటిల్
- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, తహశీల్దార్ సమక్షంలోనే వివాదం
- ప్రభుత్వ కార్యక్రమం భగ్నంచేసిన నేతపై చర్యలు : తహశీల్దార్

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసిన పట్టాలు పంపిణీ చేసే ప్రభుత్వ కార్యక్రమం రణ రంగంగా మారింది. దీనికి సంబంధించి వివరాలివి. ఎస్.కోట ఎంపీడీఓ కార్యాలయంలో తహశీల్దార్ కిరణ్‌కుమార్ అధ్యక్షతన బుధవారం మధ్యాహ్నం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, జెడ్పిటీసీ ఎం.వెంకటలక్ష్మి, వైస్ఎంపీపీ సుధారాజు, ఎస్.కోట సర్పంచ్ జి.సంతోషికుమారి, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు వేదికపై కూర్చున్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడిన అనంతరం మహిళలకు పట్టాలు పంపిణీ చేస్తున్న సమయంలో వైఎస్సార్సీపీ స్థానిక నేత రెహ్మాన్ ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, ఇతర నేతలను పార్టీ మారిన మీరు ఏ ముఖం పెట్టుకుని వేదికపై కూర్చు న్నారంటూ దుర్భాషలాడటంతో ఎంపీపీ గట్టిగా అరుస్తూ టేబుల్ పై ఉన్న వాటర్ బాటిల్ తీసి రెహ్మాన్ పైకి విసరడంతో ఆయన ముఖానికి తగిలింది. రెహ్మాన్ తిరిగి విసిరిన బాటిల్ జెడ్పిటీసీ ఎం.వెంకటలక్ష్మి నుదుటన గట్టిగా తగిలింది. దీంతో నేతలు, ఇరువురు అరుపులతో సమావేశం అర్ధాంతరంగా నిలిచిపోయింది. ఈ సమ యంలో తహశీల్దార్ కిరణ్‌కుమార్ జోక్యం చేసుకుని ప్రభుత్వ కార్యక్రమాన్ని భగ్నం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఇదే సమయంలో వివాదానికి కారణమైన రెహ్మాన్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ను ఎమ్మెల్సీ రఘురాజు ఆదేశిస్తూ టేబుల్ తోయటంతో సామాగ్రి కిందపడిపోయాయి. ఇక వేదికపై ఉన్న ఎమ్మెల్యే కడుబండి కూడా సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులపై రెహ్మాన్ అసందర్భ వ్యాఖ్యలు పట్ల తహశీల్దార్ ఫిర్యాదు చేస్తా రంటూ చెప్పిన మాటలు ఏ ఒక్కరూ పట్టిం చుకోకపోవటం విశేషం. ఎస్సీ ఎంపీపీననే తనను చిన్నచూపు చూసి కులం పేరుతో



రెహ్మాన్ దూషణలు చేశాడని ఎంపీపీ సోమేశ్వరరావు తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆరోపించారు. తహశీల్దార్ ఆహ్వానం మేరకు ఎంపీపీగా ప్రభుత్వ సమావేశానికి హాజరయ్యా. ఇక ప్రజాప్రతినిధులు కూడా ప్రోటోకాల్ ప్రకారం సభకు హాజరయ్యారు. ఏ విధంగా రెహ్మాన్ ప్రభుత్వ సమావేశంలోకి చొరబడి వేదికపై కూర్చున్న మమ్మల్ని దూషణలు చేస్తారు. జెడ్పిటీసీని కొట్టి, వేదికపై కూర్చున్న ఎస్సీ ఎంపీపీనైన నన్ను, మిగిలిన నేతలను తిట్టిన రెహ్మాన్ పై తక్షణమే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్సీ ఎస్టీ సంఘాలతో నిరసన ప్రదర్శనలు చేపడతామని హెచ్చరించారు. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివా సరావు సమక్షంలో జరిగిన ఈ సంఘటనను ఎమ్మెల్యే ఖండించలేదని, ఎస్సీ ఎస్టీలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి గౌరవం ఉన్నా ఎమ్మెల్యే కి లేకపోవడం బాధాకరం. ఇలాంటి అనేక సంఘటనలకు పశ్చాత్తాపంతోనే వైసీపీ పార్టీని వీడాల్సి వచ్చిందని స్పష్టంచేశారు. సమావేశంలో వైస్ ఎంపీపీ సుధా రాజు, ఎస్.కోట సర్పంచ్ సంతోషికుమారి, ఎంపీటీసీలు వాకాడ సింహాచలం, మజ్జి దేవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎంపీపీ సోమేశ్వరరావు, పలువురు నేతలు తహశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని తహశీల్దార్ కిరణ్ కుమార్ తో రెహ్మాన్ పై చర్యలకు పట్టుబట్టారు. కేసు నమోదులో జాప్యం ఎందుకు చేస్తున్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఒక మాట..ఇక్కడొక మాట ఎందుకని తహశీల్దార్ తో వాగ్వాదానికి దిగారు. మీరు చర్యలు తీసుకోకుంటే ఎస్సీ ఎస్టీలతో ధర్నాకు దిగుతానని ఎంపీపీ స్పష్టం చేశారు. ఈ సమయంలో తహశీల్దార్ అక్కడున్న మా రెవెన్యూ ఉద్యోగులతో జరిగిన విషయం చర్చించడంతో పాటు ఆర్డీఓ దృష్టికి ప్రభుత్వ కార్యక్రమం భగ్నం చేసిన వ్యక్తి విషయం తీసుకుని వెళ్లి చర్యలు

రోడ్డు ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలి

వాహనాలకు హై సెక్యూరిటీ నంబరు ప్లేట్లు తప్పనిసరి

జాయింట్ కలెక్టర్ శోభిక

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: రోడ్డు ప్రమాదాలు జరుగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింటు కలెక్టరు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు అన్నిచర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి భద్రతా కమిటీలో గల శాఖాధికారులందరూ తనిఖీచేసి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట్ల వాహనాలు పాటించవలసిన వేగం తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలలు, ప్రార్థనాలయాలు వద్ద వాహనాలు వేగం తగ్గించే విధంగా సూచకలు ఏర్పాటుచేయాలని తెలిపారు. రోడ్డు మరమ్మత్తుపనులకు కావలసిన నిధులు గూర్చి ప్రతిపాదనలు పంపించాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను జాయింటు కలెక్టరు ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను ఐఆర్ఎడి నందు తప్పని సరిగా నమోదు చేయాలని అందుకుగాను జిల్లా లో గల ఆనుపత్రులన్ని ఐఆర్ఎడి యాప్ వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు, విద్యార్థులకు, డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వాహనాలకు హై సెక్యూరిటీ నంబరు ప్లేట్లు తప్పని సరిగా బిగించుకోవాలని తెలిపారు. హిట్ అండ్ రన్ కేసులపై చర్యలు నిమిత్తం ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టం అమలుకు కమిటీ నియమించాలని, వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లారవాణాశాఖఅధికారి సి. మల్లిఖార్జునరెడ్డి, ఎ ఎస్ పి సునీల్ శ్రవణ్, జిల్లా పంచాయతీ అధికారి బి. సత్యనారాయణ, పోలీసు, రోడ్లు భవనాలు, ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిబాపూలే గురుకులాలకు ఏప్రిల్ 27నప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర-పార్వతీపురం: ఉమ్మడి విజయనగరం జిల్లాలోగల మహాత్మా జ్యోతిబాపూలే ఆంధప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాలలో 2024-25 విద్యాసంవత్సరానికి 5వతరగతి(ఆంగ్ల మాధ్యమం)లో ప్రవేశాలకు బిసీ, ఎస్సీ, ఎస్టీ ఇబిసి అభ్యర్థులనుండి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కన్వీనరు ప్రిన్సిపాల్ మూకల పెంటయ్య తెలిపారు. ఆయన ప్రవేశ పరీక్షకు సంబంధించి షెడ్యూల్ ను విడుదలచేశారు. 9నుండి 11 సంవత్సరాల వయసుగల బిసీ, ఇబిసి మరియు ఇతర విద్యార్థిని, విద్యార్థులు, 9నుండి 13 సంవత్సరాలు వయస్సుగల ఎస్సీ, ఎస్టీ విద్యార్థిని, విద్యార్థులు https://mjpapbcwreis.apcfss.in లో వంద రూపాయలు చెల్లించి మార్చి 31వ తేదీలోగా ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్లైన్ ద్వారా మాత్రమే ధరఖాస్తు చేసుకోవాలని, రిఫరెన్స్ నంబరు ఉపయోగించి హాల్ టికెట్ డౌన్లోడు చేసుకోవాలని తెలిపారు. ఆఫ్లైన్లో ధరఖాస్తులను నేరుగా స్వీకరించడం జరుగదని తెలిపారు. ప్రవేశ పరీక్ష 27.04.2024న నిర్వహించబడునని తెలిపారు. గజపతినగరం (బాలురు) పాఠశాలలో 80 సీట్లు, నెల్లిమర్ల స్కూలు మరియు జూనియర్ కళాశాల (బాలికలు) 80 సీట్లు, నెల్లిమర్ల (మత్స్యకార) బాలురు 80 సీట్లు, గంట్యాడ (బాలికలు) పాఠశాలలో 80 సీట్లు, విజయనగరం (బాలురు) పాఠశాలలో 40 సీట్లు, కొత్తవలస జమ్మాదేవిపే(బాలికలు) పాఠశాలలో 40 సీట్లు, కారాడ, (బొబ్బలి) బాలురు పాఠశాలలో 80 సీట్లు, సాలూరు బాలికల పాఠశాలలో 80 సీట్లు, కురుపాం బాలురు పాఠశాలలో 40 సీట్లు, పార్వతీపురం బాలికల పాఠశాలలో 40 సీట్లు అందుబాటులో కలవని తెలిపారు.

అగ్ని ప్రమాదాల నివారణకు మాక్‌డ్రిల్

విశాలాంధ్ర-బెలగాం : అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, పెట్రోల్ బంకులలో అగ్ని ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పార్వతీపురం ఎస్ఎఫ్ఓ పి.పైడిరాజు ఆధ్వర్యంలో బుధవారం పార్వతీపురం మునిసిపల్ పాత బస్టాండ్ సమీపంలో గల బాబు ఫిల్లింగ్ స్టేషన్ హెచ్పి పెట్రోల్ బంక్ వద్ద అవగాహనా (మాక్‌డ్రిల్) కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పార్వతీపురం అగ్నిమాపక కేంద్రం ఫైర్ ఆఫీసర్ పైడిరాజు వివిధ రకములైన అగ్నిప్రమాద కారణాలు, సంభవించే వేళ తీసుకోవాల్సిన నివారణ చర్యలపై, గ్యాస్, ఎలక్ట్రికల్ వలన కలిగే అగ్నిప్రమాదాల గురించి సిబ్బందికి అవగాహన కల్పించే విధంగా తన సిబ్బందితో ఫైర్ డెమో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది డిఓపి ఎం. భాస్కరరావు, ఎఫ్ఎంజి కిషోర్, ఎఫ్ఎఫ్ఎం ఎ. బాబా పెట్రోల్ బంక్ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుద్యోగులకు సంజీవినిగా అభిలాష లైబ్రరీ లు

విశాలాంధ్ర-సీతంపేట: మండలంలో 31 గ్రామ సచి వాలయాలకు గాను 19 గ్రామ సచివాలయాలకు అభిలాష లైబ్రరీలు మంజూరు కాబడ్డాయని సచివాలయం టు వెల్ఫేర్ అసిస్టెంట్ అరిక.అనురాధ విశాలాంధ్రకు తెలిపారు. నిరుద్యోగ యువతకు అన్నిరకాల కాంపిటేటివ్ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచింది అని నిరుద్యోగ యువత అభిలాష లైబ్రరీ లో 170 రకాల పుస్తకాలు గ్రామ సచివాల యాల్లో నిరుద్యోగ యువతకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. డీఎస్సీ, టెట్, నీట్, ఎంసెట్, గ్రూప్ వన్, గ్రూప్ టు, సివిల్స్, సంబంధించిన అన్ని రకాల కాంపిటీటివ్ పుస్తకాలు ఈ దిగువన తెలిపిన సచివాలయాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు.

వలసబల్లేరు పోలీసు వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-కురుపాం: నీలకంఠాపురం పోలీసులు, ఎస్ఐ నీలకంఠ రావు ఆధ్వర్యంలో వలసబల్లేరులో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేషం స్పందన లభించింది.బుధవారం పాలకొండ డిఎస్పీ క్రిష్ణారావు ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మన్యం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వలసబల్లేరు పోలీసుల ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మెడికల్ క్యాంప్ కు సుమారు 350 మంది కి డాక్టర్ ప్రజ్ఞ, డాక్టర్ సాయి ప్రసాద్, సంధ్య, అభినవ్ కుమార్ లు వైద్య పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారందరి కీ మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే కంటి పరీక్షల కోసం పుష్పగిరి కంటి వైద్యబృందం కంటి పరీక్షలు చేపట్టి మందులు పంపిణీ చేశారు. ఎల్విన్పేట సిఐ సత్యనారాయణ, కురుపాం ఎస్ ఐ షణ్ముఖ రావు,ఎల్విన్పేట ఎస్ ఐ శివప్రసాద్ , సిబ్బంది పాల్గొన్నారు

రోడ్డు పనులకు ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి శంకుస్థాపన

విశాలాంధ్ర-కొమరాడ: గిరిజనుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రహదారులు లేని గిరిజన గ్రామాలకు ఐటీడీఏ ద్వారా కురుపాం నియోజవర్గం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు మంజూరు చేశారు. బుధవారం కొమరాడ గ్రామం నుంచి దేవి కోన పంచాయతీ అంటి వలస గ్రామాలకు సుమారు మూడు కిలోమీటర్ల కు రెండు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారు బుధవారం ఎమ్మెల్యే చే రోడ్డును పనులు ప్రారంభించారు అలాగే కోనేరు నుండి పెదపిడి వరకు రోడ్డు ప్రారంభించారు చేశారు పెదపిడి నుండి లంజి గ్రామం వరకు రోడ్లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఈ రహదారి పూర్తిగా మరమ్మతులకు గురవడంతో గిరిజన ప్రజలు ఇబ్బందులు తెలిసినప్పటికీ నిధులు కొరతతో ఇన్ని రోజులు పట్టిందని, శంకుస్థాపన చేసిన రోడ్లు వేగంగా పూర్తిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఐటిడిఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శాంతి ఈశ్వరరావు, డిఈ ఎంపీపీ శెట్టి శ్యామల జడ్పిటిసి ద్వారపురెడ్డి లక్ష్మి వైసిపి కన్వీనర్ ద్వారపురెడ్డి జనార్ధన వైసీపీ నాయకులు మధుసూదన్ రావు, వైస్ ఎంపీపీ కే అన్నపూర్ణ 2వ వైస్ ఎంపీపీ ఎన్. శరత్ బాబు, దేవికోన సర్పంచ్ శ్రీరామ విజయ పలు మరడానా సురప నాయుడు పలు పంచాయితీల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గిరిజన బాలిక మృతి

విశాలాంధ్ర కొమరాడ: మన్యం జిల్లాలో గిరిజన విద్యార్థి మరణాలు ఆగడం లేదు. ప్రతిరోజు ఒక చోటా మరణం సంభవిస్తున్న కొన్నిసార్లు మాత్రమే అవి బయటకు వస్తున్నాయి. అలాంటి ఘటన పార్వతీపురం అన్యం జిల్లా కొమరాడ మండలం దేవి కోన పంచాయతీ అంటి వలసి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. అంటి వలస గ్రామానికి చెందిన ఉయాక తేజశ్రీ గత రెండు రోజులుగా స్వల్ప జ్వరంతో బాధపడుతూ బుధవారం మధ్యాహ్నం మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఫ్యామిలీ డాక్టర్ అనేక వైద్య శిబిరాలు చేస్తున్నామన్న వైద్య సిబ్బందితోపాటు ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఏజెన్సీ ప్రాంతాల్లో మరణ ఘోష వినిపిస్తుందని గిరిజన ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజులు జ్వరం వచ్చి మృతి చెందటం ఏమిటని గిరిజన ప్రాంత ప్రజలు వాపోతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నిత్యం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతున్న ఆదిశగా క్షేత్రస్థాయిలో సిబ్బంది పర్యవేక్షణ లేక రోజుకోచోట గిరిజనులు మృత్యువాత పడుతున్నారని గిరిజన సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మన్యం జిల్లా కలెక్టర్ జిల్లా వైద్యాధికారి అధికారులు స్పందించి ఏజెన్సీ ప్రాంతాల్లో సంభవిస్తున్న గిరిజన మరణాలను నివారించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని పలు గిరిజన సంఘాలు కోరుతున్నారు.

వైసీపీకి విజయానికి ప్రతీ కార్యకర్త కీలక పాత్ర పోషించాలి

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్:త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల్లో వైసీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో రెండవ సారి ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో ప్రతీ ఒక్క కార్యకర్త కూడా కీలక భూమిక పోషించి మన పార్వతీపురం నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో గెలిచేందుకు మనం అంతా కూడా కష్టపడి పని చేయాలని స్థానిక ఎమ్మెల్యేఅలజంగి జోగారావు పిలుపునిచ్చారు. పురపాలక సంఘంలోని 23, 24 25వ పోలింగ్ బూత్ల పరిధిలో గల వార్డుల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.వైసీపీ కి అత్యధిక పోలింగ్ ఎలా నమోదు చేయాలన్న అంశంలపై అందరికీ దిశా నిర్దేశం చేశారు. బూత్ పరిధిలో గల ప్రతీ ఒక్క ఓటరిని నేరుగా కలుసుకుని జగనన్న ప్రభుత్వం వారికి చేసిన మేలును తెలియ చేయడం పాటుగా మన భవిష్యత్ మరింత బాగుండాలన్నా, సంక్షేమ, అభివృద్ధి పథకాలు మును ముందు కొనసాగాలన్నా అందరూ కూడా తప్పక వైయస్ జగన్ మోహన్ రెడ్డికి మద్దతుగా నిలిచి మన ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్న విషయం అందరికీ తెలియచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, సచివాలయం కన్వీనర్లు సామల లలిత, చందాన ఆనంద్, మెహర్ రాజేష్, నాయకులు జక్కు చిన్నం నాయుడు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

శంబరలో 'బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ'

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో శంబర గ్రామంలో పొలిట్ బ్యూరో సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి గుమ్మిడి సంధ్యారాణి ఆధ్వర్యంలో "బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ" కార్య క్రమం జరిగింది. పంచాయితీల నుండి 150 మంది యాదవ కుటుంబాలు గుల్ల వేణుగోపాల్ నాయుడు ఆధ్వ ర్యంలో గ్రామ నాయకులు నైదాన గణ, నైదాన సూర్య, ఆవాల వెంకటేష్, మద్ది రాము, పుర్రు నారాయణ సమక్షంలో గుమ్మిడి సంధ్యారాణి నైదాన, మద్ది, కోయ్యాన, సబ్బి, ఆవాల కుటుంబీకులు, తదితరులకు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో స్థానిక మహిళలు, యువత ఆమెకు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో యువత మాట్లాడుతూ, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మమ్మల్ని పట్టించుకోవటం లేదని, రోడ్లు, మంచినీటి సౌకర్యం, ఉపాధి, కల్పిస్తామని, చెప్పి నేటికీ కార్యరూపం దాల్చకుండ మోసం చేస్తున్నారని తెలిపారు. కరెంట్ బిల్లులు, గ్యాస్ రెట్లు, నిత్యావసర వస్తువుల రేట్లు విపరీతంగా పెరిగిపోయాయని రోజు కూలీ చేసుకొనే మాకు ఎలా బ్రతకాలో తెలియటం లేదని చెప్పుకొచ్చారు. దీనిపై సంధ్యారాణి మాట్లాడుతూ రానున్న రోజుల్లో టీడీపీ గెలిచిన వెంటనే నిత్యావసరాల వస్తువులు అందరికీ అందుబాటు ధరలలో వుంటాయని, లబ్ధిదారులు అందరికీ అన్ని పథకాలు ఇస్తామని హామీ ఇచ్చారు. రాబోవు శాసన సభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను చంద్రబాబు నాయుడు మీముందుకు పంపించారన్నారు. తనను ఆశీర్వదించాలని శంబర గ్రామం ప్రజలను కోరారు. కార్యక్రమంలో 21 పంచాయతీల నాయకులు, అభిమానులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

సమయపాలన పాటించని సచివాలయ ఉద్యోగులు

ఖాళీ కుర్చీలతో దర్శనమిస్తున్న కూర్మరాజుపేట గ్రామ సచివాలయం

విశాలాంధ్ర-సాలూరు రూరల్: మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న కూర్మరాజుపేట గ్రామ సచివాలయంలో బుధవారం మధ్యాహ్నం సిబ్బంది లేక ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. వివరాలివి.. కూర్మరాజుపేట గ్రామ సచివా లయంలో 10మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. వీరంతా విధులలో తీవ్ర నిర్లక్ష్యం వ్యవహరిస్తూ ఒకపూట మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారని పలుమార్లు గ్రామస్థులు పత్రికల దృష్టికి తీసుకువచ్చారు. బుధవారం మధ్యాహ్నం పత్రికా బృందం గ్రామ సచివాలయానికి వెళ్లగా సచివాలయ మహిళా పోలీసు తప్ప మిగిలిన వారందరూ విధులకు దుమ్మాకొట్టి వెళ్లిపోవడంతో ఖాళీ కుర్చీలు, ప్రభుత్వం ఏర్పాటుచేసిన కంప్యూటర్,ఇతర సామాగ్రి మాత్రమే దర్శనమిచ్చాయి. ఆ తరువాత కొంతసేపటికి వెటర్నరీ అసిస్టెంట్ పంచాయతీ కార్యాలయానికి చేరుకున్నారు. సచివాలయ పరిధిలో ఉన్న వివిధ శాఖల ఉద్యోగులు ఉదయం 9 గంటలకు హాజరై సాయంత్రం 5 గంటల వరకు కార్యాలయం లోనే ఉండాలి. అలాంటిది నిత్యం జిల్లా స్థాయి అధికారుల తాకిడి ఉండే సాలూరు మున్సిపాలిటీకి ఆనుకొని ఉన్న కూర్మరాజుపేట గ్రామంలో సచివాలయ ఉద్యోగుల అలసత్వం ఆశ్చ ర్యాన్ని కలిగిస్తుంది. ఉన్నతాధికారుల పర్య వేక్షణ లోపం వలనే సచివాలయ సిబ్బంది తమ ఇష్టారాజ్యాంగా విధులు నిర్వర్తిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. దుమ్మా కొట్టిన ఉద్యోగుల కోసం పంచాయతీ కార్యదర్శి ముత్యాలు ను వివరణ కోరగా ఏఎన్ఎమ్,వెల్ఫేర్ అసిస్టెంట్ లు సెలవులో ఉన్నారని,అగ్రికల్చరల్ అసిస్టెంట్ మండల వ్యవసాయ అధికారి కార్యాలయం లో మీటింగ్ నిమిత్తం వెళ్లినట్లు తెలిపారు.డిజిటల్ అసిస్టెంట్ మరియు సచివాలయ మహిళా పోలీసులు పంచాయతీ కార్యాలయం లోనే ఉంటారన్నారు.ఎంపిడిఓ అనుమతితో తాను జిల్లా పంచాయతీ కార్యాలయానికి వెళ్తున్నట్లు వెల్లడించారు.



సుప్రియకు చిరు సాయం

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: పట్టణానికి చెందిన కట్టా సుప్రియ ఇటీవల జరిగిన సి.ఏ.ఫౌండేషన్ పరీక్షల్లో ఉత్తీర్ణురాలైంది. ఆమె తల్లి దండ్రులకు సి.ఏ.చదివించుటకు ఆర్థికస్థోమత చాలకపోవడంతో స్థానిక పచ్చిగుళ్ల రామారావు సహకారంతో 'జిల్లా ఆర్యవైశ్య మిత్రుల గ్రూప్' ను సంప్రదించారు. గ్రూప్ అధ్యక్షులు ఆలవెల్లి శేఖర్ వెంటనే స్పందించి గ్రూప్ సభ్యుల సహకారంతో రూ.53 వేలు సుప్రియ చదువుకు సాయం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శేఖర్ మాట్లాడుతూ విద్య,వైద్యం, వివాహాలు కోసం ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చేయూతనందిస్తామని అన్నారు. కార్యదర్శి డిమ్స్ రాజు మాట్లాడుతూ గత 4 సంవత్సరం లుగా గ్రూప్ సభ్యులు ద్వారా అనేక ప్రజాహిత సేవా కార్యక్రమంలు నిర్వహి స్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పచ్చిగుళ్ల రామారావు, తీగెల సతీష్, బి.పి.ఎస్.రామయ్య, ఏడుకొండలు, రాంజీ, కాపుగంటి రవి, కోటేశ్వ రరావు, కట్టమూరి శంకర్రావు, పెంటపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు మంత్రి బొత్సచే రుషింగి కిమ్మివంతెన ప్రారంభం

విశాలాంధ్ర-వంగర: ఈ నెల 14న (గురువారం) రుషింగి కిమ్మి వంతెనను ప్రారబించ నున్నారు. మంత్రిబొత్స సత్య నారాయణ బ్రిడ్జిను జాతికి అంకితం చేయనున్నారు. ఈ వంతెన నిర్మాణం పూర్తి కావటానికి సుమారుగా 13సంవ్వత్సరాలు పట్టింది.2010లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా పనిచేసిన కొండ్రు మురళీ మోహన్‌రావు హయాంలోఈ వంతెనకు శ్రీకారంచుట్టారు. దీనికీ ముందు ఏడాది ఋషింగీ, వీరఘట్టం మండలం కిమ్మి మద్య గలనాగావళి నదిలో అక్టోబర్ 9 బోటు బోల్తా పడీ ప్రమాదానికి గురికావటం వల్ల అందులో ప్రయాణం చేస్తున్న 9మంది ప్రమాధానికి గురైమరణించారు.ఈ మరణించిన కుటుంబాలను పరామర్శకు కిమ్మి వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి కే.రోశయ్య ముందుగా దీనికి శ్రీకారం చుట్టిన అనంతరం కిరణ్ కుమార్ రెడ్డి మంత్రివర్గంలో ఉన్న కోంధ్రు కృషివల్ల ఈ వంతెన మంజూరైంది.అయితే బోటు నాగావళి నదిలోముంపునకు గురై ప్రయాణీకులుమరణించటంతో నాటి ప్రభుత్వం వెంటనే స్పందించింది. 2010నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రిగా పనిచేస్తున్న కొంధ్రుమురళీమోహన్ కృషి ఫలితంగా నాగావళి నదిపైవంతెనకు రూ.27.5కోట్ల తో నాగావళి నదిమీదను ఋషింగీ, కి మ్మి మధ్య నాగావళి నది మీదను బ్రిడ్జి శంకుస్థాపన చేసి వంతెన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. సుమారుగా గత 20 ఏళ్ల క్రితం కిమిడి కళావెంకటరావు కృషి వల్ల సువర్ణ ముఖీ,వేగావతి కలిసివస్తున్న నది మీదను మద్దువలస జిమగ్గూరు మధ్య ఈ నదిపై మొదటగా వంతెన నిర్మించారు. అనంతరం సువర్ణ నదుపనే మన్యం జిల్లా బలిజిపేట మండలం నారాయణపురం, గౌరిపురం వద్ద రెండవ వంతెన కళా వెంకట రావు గత టిడిపి ప్రభుత్వ హయాంలో బ్రిడ్జి మంజూరు,శంఖు స్థాపన చేసి, వంతెన నాలుగేళ్ల లోపూర్తి చేశారు. ప్రస్తుతం ఋషింగి కిమ్మెన వంతెన తో ఈ మండల ప్రజలకు రహదారులఇబ్బందులు తొలగాయని చెప్పక తప్పదు.. ఈ వంతెన ప్రారంభం కావటం పట్ల ఋషింగి సర్పంచ్ ఎలకల భాగ్యలక్ష్మీ ప్రభుత్వపెద్దలకు అభినందించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పథకంను సద్వినియోగం చేసుకోండి

మున్సిపల్ చైర్మన్ సావు

విశాలాంధ్ర -బొబ్బిలి: పట్టణం కుమ్మర వీధి సచివాలయ 14,18వార్డ్ పరిధిలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 క్యాంప్ ను బుధవారం మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు సందర్శించి, వైద్యులతో మాట్లాడి అందిస్తున్న వైద్య సేవలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. విద్యా,వైద్య రంగాలకు సంబంధించి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనబరచడటమే కాకుండా ఏటా వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని,పెరిగిన జనాభా, వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంలో వైయస్సార్ హెల్త్ సెంటర్లను నిర్మించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలన్నదే లక్ష్యమన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో వైద్యం అందక పేదలు చనిపోతున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష మొదటి విడత విజయవంతం కావడం, ప్రజల నుంచి మంచి స్పందన లభించడంతో రెండో విడతను ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మనులు గొలగాని రమాదేవి గారు, చెలికాని మురళీకృష్ణ రావు గారు, 14వ వార్డ్ కౌన్సిలర్ శీర శ్రీలక్ష్మి, డిపిట వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి కుళాయిలుకు శంకుస్థాపన

విశాలాంధ్ర-భోగాపురం: మండలంలో రెడ్డి కంచేరు గ్రామంలోవాటర్ ఎయిడ్ సంస్థ ద్వారా ఇంటింటి కుళాయిలు ఏర్పాటుకు బుధవారం శంకుస్థాపన చేసారు. ముఖ్య అతిథిగా భోగాపురం మండలం ఎంపీపీ సలహాదారులు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి హాజరయ్యారు. వాటర్ ఎయిడ్ సంస్థ ద్వారా రెడ్డి కంచేరు గ్రామంలో 210 ఇళ్లకు ఇంటింటి కులాయిలను ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ పి ప్రవీణ్ కుమార్,ప్రతినిధులు మహమ్మద్, కొండమ్మ, అలాగే ఆర్ డబ్లు ఎ ఇ హేమంత్, సర్పంచ్ బి రమణ, సెక్రటరీ ఎన్ రాజకుమార్, ఎంపీటీసీ డి బంగారు రెడ్డి, జెసిసి కన్వీనర్ బి ఎర్రప్పల నారాయణ,వైఎస్ సర్పంచ్ జి అప్పన్న, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎన్ వంశీరెడ్డి గ్రామ పెద్దలు తదితరులు హాజరయ్యారు.

సౌత్ ఇండియా మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో రిటైర్డ్ రైల్వే ఉద్యోగి మూర్తి హవా

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోటకు చెందిన రిటైర్డ్ రైల్వే ఉద్యోగి ఎంఎస్ఎన్ మూర్తి కర్ణాటక రాష్ట్రం, ఉడిపి లో ఈనెల 9, 10 తేదిలల్లో జరిగిన సౌత్ ఇండియా అథ్లెటిక్స్ పోటీలలో 80 సంవత్సరాలు దాటిన విభాగంలో 40 మీటర్ల రన్నింగ్ పోటీల్లో వెండి పతకం, షాట్ పుట్ లో వెండి పతకం, జావలిన్ త్రో భాగంలో కాంస్య పతకంతో 3 పతకాలు సాధించి హవా కొనసాగించారు. మూర్తి ఇంతకుముందు కూడా అనేక రాష్ట్ర, జాతీయ స్థాయిలో బంగారు ,వెండి పథకాలు సాధించి అథ్లెటిక్స్ లో తిరుగులేదని నిరూపించారు. మూర్తి రైల్వే డిపార్ట్మెంట్లో ఉద్యోగ విరమణ చేసిన తర్వాత ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం క్రీడలను ప్రారంభించారు. కుమారులు సహ కారంతో 80 వసంతాలలో కూడా కుర్రాళ్ళ వలే గ్రౌండ్లో కలియ తిరుగుతూ అందరి మన్ననలు పొందుతున్నారు. మూర్తి అనేక సేవా సంస్థల్లోనూ, ఎస్ కోట పున్యగిరి వాకర్స్ క్లబ్ లో కుర్రాలలో కుర్రాళ్ళ వలె పెద్దల్లో పెద్దతరహాగా కలిసిపోతూ అందరికీ తలలో నాలుకవలె సహాయ సహకారాలు అందిస్తూ ఉంటారు. మూర్తికి స్నేహ స్వచ్ఛంద సేవా సంస్థ వారు, పుణ్యగిరి వాకర్స్ క్లబ్ వారు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అకాడమీ చీఫ్ కోచ్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు, క్రీడాకారులు, మూర్తి, అంతర్జాతీయ స్థాయిలో కూడా మరిన్ని పతకాలు సాధించాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

తిమిడిలో రెండు బోరు బావుల నిర్మాణానికి శంఖుస్థాపన

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట మండలం తిమిడి గ్రామంలో గంగిరెడ్ల కోలనీ ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలోను, తిమిడి గ్రామంలోని పొల్లమ్మతల్లి ఆలయం వద్ద ఒకొక్క లక్ష అంచనా వ్యయంలో చేపట్టబోయే మంచినీటి బోరు బావుల నిర్మాణానికి ఎంపిపి సండి సోమేశ్వరరావు, వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు బుధవారం శంఖుస్థాపన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధి గ్రామాల్లో అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఒబ్బిన త్రినాదమ్మ, వైస్ సర్పంచ్ స్వామినాయుడు, వార్డు మెంబర్లు కాటమయ్య, అర్జున, పాలకేంద్రం డైరక్టర్ సత్యనారాయణ, మాజీ వార్డు మెంబర్ సన్యాసినాయుడు, వశి మాజీ సర్పంచ్ కె.వెంకటరావు, వీరనారాయణం మాజీ ఎం.పి.టి.సి బోజంకి గోవింద, నాయకులు గంగరాజు, సతీష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రచనలతో వాడుక భాషకు వన్నెతెచ్చిన కవయిత్రి మొల్లమాంబ

పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతిని జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పోలీసు కార్యాల యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ ముఖ్య అతిథిగా హాజరై, కవయిత్రి మొల్ల మాంబ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ-16వ శతాబ్దానికి చెందిన ఆతుకూరి మొల్లమాంబ తెలుగు కవయిత్రిగా కీర్తి గడించారన్నారు. వాఙ్మయ మూలాలు ఆధారంగా కవయిత్రి స్వతంత్ర భావాలు కలిగిన వ్యక్తని, ఆమె సరళమైన వాడుక భాషలో సామాన్యులకు కూడా అర్ధమయ్యే శైలిలో రచనలు చేసారన్నారు. సంస్కృత భాషలోని రామాయణాన్ని ప్రప్రధమంగా తెలుగులోకి అనువదించి మహిళగా మొల్లమాంబ ఘనత వహించారన్నారు. మొల్లమాంబ రచించిన మొల్ల రామాయణంలో ఆరు కాండాలు, 871 పద్యాలు ఉండగా, వీటిని కవయిత్రి మొల్లమాంబ కేవలం 5 రోజుల్లోనే రాసినట్లుగా ప్రతీతి చెందారన్నారు. ఈ సందర్భంగా మొల్లమాంబ చిత్రపటానికి పోలీసు అధికారులు పూలమాలలు వేసి, పుష్పాలు సమర్పించి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, డిసిఆర్బి సిఐ జె.మురళి, రిజర్వు ఇన్స్పెక్టరు టి.శ్రీనివాసరావు, డిపిఒ పర్యవేక్షకులు ప్రభాకరరావు, డిసిఆర్బి ఎస్ఐ గణేష్, డిటిఆర్బి ఎస్ఐ ప్రభావితి మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొని, మొల్లమాంబ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

నేడు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గజపతినగరం: నేడు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సంద ర్భంగా గజపతినగరం నియోజకవర్గం దత్తి రాజేరు మండలం స్టేషన్ బూర్జి వలస గ్రామంలో జనసేన జెండా ఆవిష్కరణ జరుప బడునని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయాల వ్యవహారాల కమిటీ సభ్యురాలు పడాల అరుణ రాష్ట్ర కార్యదర్శి పాలవలస యశస్విని మరియు బిజెపి జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ బిజెపి గజపతినగరం ఇంచార్జ్ దేవర ఈశ్వరరావు మండల జిల్లా నాయకులు విచ్చేస్తున్నారని కావున వీర మహిళలు సీనియర్ నాయకులు పవన్ కళ్యాణ్ అభిమానులు అందరూ కలిసికట్టుగా విచ్చేసి ఈ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయవలసిందిగా దత్తి రాజేరు మండల అధ్యక్షులు చప్ప అప్పారావు ఉమ్మడి జిల్లా కార్యనిర్వహక కమిటీ సభ్యులు మామిడి దుర్గాప్రసాద్ లు కోరారు.

పాలవలసలో పౌష్టికాహార పక్షోత్సవం

విశాలాంధ్ర-గుర్ల: గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులకు బాలింతలకు పౌష్టికాహారం విలువలను తెలిసే విధంగాఅవగాహన కల్పించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని అంగన్వాడి కార్యకర్తలు ఆదిలక్ష్మి అప్పలకొండ వరలక్ష్మిఅన్నారు. బుధవారం పాలవలస గ్రామంలో పౌష్టికాహారపక్షోత్సవములు కార్యక్రమం నిర్వహించారు గరివిడి ప్రాజెక్టు పరిధిలోనున్న పాలవలసలో గర్భిణీలకు బాలింతలకు మహిళలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఈనెల 6నుంచి 28వ తేదీ వరకు ప్రతి అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం పై అవగాహన కార్యక్రమం లు జరిపించాలని ఐసిడిఎస్ శాఖ ఆదేశాలను అందించారు అందులో భాగంగా గర్భిణీలకు బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు రక్తహీనత లోపం వల్ల జరిగే అనర్ధాలను కూడా చెప్పారుబాల్య వివాహాలు వలన కలిగే అనర్ధాలను కూడా వివరించారు ప్రతి చిన్నారి అంగన్వాడికి పంపించే విధంగా చూడాలన్నారు ప్రతి ఒక్కరికి చదువు చాలా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వైద్య సిబ్బంది ఆరోగ్య సిబ్బంది తోపాటు అంగన్వాడి సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు .

పండగ వాతావరణంలో సచివాలయ భవనాల ప్రారంభోత్సవాలు



విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని వేపాడ, వల్లంపూడి, బల్లంకి, కుమ్మపల్లి, సోంపురం తది తర గ్రామాలలో సచివాలయ సముదాయ భవ నాల ప్రారంభోత్సవాలు మంగళవారం పండగ వాతావరణంలో జరిగాయి. మండల కేంద్రం వేపాడలో సచివాలయం భవనం స్థానిక వైసీపీ నాయకులు నిరుజోగి శ్రీను నిర్మించగా వల్లంపూడిలో స్థానిక సర్పంచ్ రుద్ర అంజలి, వెంకటరావు దంపతులు రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ కేంద్రాలను నిర్మించారు. అలాగే బల్లంకి గ్రామంలో సచివాలయం భవనం, రైతు భరోసా కేంద్రాలను గ్రామ సర్పంచ్ బల్లంకి వరలక్ష్మి, కనకరాజు దంపతులు నిర్మించగా, వెల్నెస్ కేంద్రాన్ని వైసీపీ నాయకులు బొద్దు శ్రీనివాసరావు నిర్మించారు. అదేవిధంగా కుమ్మపల్లిలో సచివాలయం సముదాయ భవనాలను కాంట్రాక్టర్ నిర్మించగా సోంపురం గ్రామంలో సచివాలయం భవనాన్ని గ్రామానికి చెందిన మురిపిండి గోవింద నిర్మించారు. ఆయా గ్రామాలలోని సచి వాలయం భవన సముదాయాలన్ని ఒకే సమయంలో నిర్మాణానికి నో చుకోగా ఎస్ కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఈ భవనాలన్నింటిని అట్టహాసంగా ప్రారంభించగా డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు, ఎంపీపీ దొగ్గసత్యవంతుడు, జెడ్పీటీసీ ఎస్ అప్పారావు, మండల పార్టీ అధ్యక్షుడు జగ్గిబాబు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటరావు,మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

సీతారామచంద్ర ఆలయాన్ని ప్రారంభించిన అహోబిలం జీయర్‌స్వామి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక నాగవంశం వీధిలో వేంచేసి ఉన్న సీతారామచంద్ర ఆలయాన్ని అహోబిలం జీయర్‌స్వామి ప్రారం భించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ప్రారంభానికి ముందు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకు న్నారు. అనంతరం అహెూబిలం జీయర్ స్వామి భక్తులను ఉద్దేశించి అభిభాషణ చేశారు. గుడిలో ఉన్న రామున్ని ప్రతి ఒక్కరూ గుండెల్లో పెట్టుకోవాలని అన్నారు. మనిషి జీవనంలో ప్రతి గమనాన్ని రామాయణం సూచిస్తుంది చెప్పారు. నాగవంశం వీధిలో పురాతన ఆలయంగా ఉన్న రామాలయాన్ని పునర్నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ పురాతన రామాలయం శిథిలావస్థకు చేరడంతో స్థానికుల విజ్ఞప్తి మేరకు దేవాదాయ శాఖ నుండి 40 లక్షలు మంజూ రయ్యే విధంగా కృషిచేసాన న్నారు. స్థానికులు 10 లక్షలు సమకూర్చడంతో ఆలయ నిర్మాణం పూర్తయిందని అన్నా రు. తాను కూడా ఆలయ నిర్మాణానికి లక్షలు విరాళంగా ఇచ్చానని చెప్పారు. ఏ ప్రాంతంలో అయితే ఆధ్యాత్మిక, సేవాతత్పరత కార్యక్రమాలు జరుగుతాయో అక్కడ ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారన్నది తన నమ్మకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కనకాల నాగవల్లి, కాళ్ళ సూరిబాబు, చెరుకూరి శ్రీధర్, ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు బేరు సత్యనారాయణ, పల్లా నారాయణరావు, మద్దిల శ్రీనివాసరావు, మద్దిల దుర్గారావు, కనకల సూర్యనారాయణ, కనకల పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

మాజీఎమ్మెల్యే జయమణిని కలిసిన ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర -సీతానగరం: పార్వతీపురం మాజీఎమ్మెల్యే, ఎస్సీ కమిషన్ సభ్యురాలు సవరపు జయమణిని ఎమ్మెల్యే అలజింగి జోగారావు కలిశారు. ఆమెతో మాట్లాడి త్వరలో జరగనున్న ఎన్నికల్లో తనకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు.పార్టీ కార్యక్రమాలు గూర్చి కొద్దిసేపు మాట్లాడారు. ఆయనతోపాటుమండల ప్రజాప్రతినిధులు పార్టీపెద్దలు పాల్గొన్నారు.అనంతరం పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఇజ్జాడ సింహాచలం, మజీ ఇరిగేషన్ చైర్మన్ ఇజ్జాడ రాంబాబుల ఇంటికి వెళ్లి వారినికలిసి మాట్లాడారు. తనకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు.

వైసీపీలో చేరిన చినఅంకలం సర్పంచ్ తిరుపతిరావు

ఇటీవల వైఎస్సార్సీపీ నుండి టీడీపిలో చేరిన చినఆంకలం సర్పంచ్ పోల తిరుపతిరావు, అతని అనుచరులు తిరిగి బుదవారం ఎమ్మెల్యే జోగారావు సమక్షంలో వైఎస్సార్సీపీ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రెండు రోజుల క్రితం సర్పంచ్ సోదరుడు పోల సత్యనారాయణ (పిఎస్ఎన్) వైఎస్సార్సీపీలో చేరిన సంగతి తెలిసిందే.

అంతా ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

ఒకటి, రెండురోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్నం దున పార్టీ క్యాడర్,పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిదులు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే జోగారావు పిలుపునిచ్చారు.బుదవారం సాయంత్రం సీతానగరంలో పార్టీ శ్రేణులతో సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికలలో ఉత్సాహంగా పాల్గొని ఉమ్మడి పార్టీల నాయకులకు తగు బుద్ధి చెప్పాలని కోరారు.ఈసమావేశం ముగిసాక మండలంలోని రంగమ్మపేట గ్రామంలో సిద్ధంసభను నిర్వహించారు. అంతా కలిసికట్టుగా ఉండి ఎన్నికలలో జోగారావును రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నామని రంగమ్మపేట గ్రామవైఎస్సార్సీపీ క్యాడర్ తో పాటు మండల వైఎస్సార్సీపీ క్యాడర్ తెలిపారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-పాచిపెంట: జిల్లాలో పోలింగ్ 80 శాతానికి పెంచే లక్ష్యంగా ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తూ స్వీప్ కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా స్వీప్ నోడల్ ఆఫీసర్ ఏ రాజశేఖర్ రెడ్డి మరియు మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి అనంతలక్ష్మి బుధవారం జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి అధికారి అనంతలక్ష్మి మాట్లాడుతూ మహిళా ఓటర్లలో చైతన్యం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లా స్వీప్ నోడల్ అధికారి ఏ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అన్ని ప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచి ప్రజలు స్వేచ్ఛాయిత వాతావరణం లో నిర్వహింగా ఓటు హక్కును వినియోగించుకునేలా జిల్లాలో చైతన్య కార్యక్రమాలను నిర్వహిం చడం జరుగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ గారి ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా స్వీప్ కార్యక్రమాలు అమలుకు కార్యాచరణ సిద్ధం చేశాము అన్నారు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకునేలా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం ఇంకా పెంచేందుకు చేపడుతున్న కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు అర్హులైన వారు ఇంకా ఓటరు జాబితాలో నమోదు కాకుంటే తక్షణం ఫారం 6 ద్వారా ఓటర్ నమోదు చేసుకునే అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు సాధా రణ ఎన్నికలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల వరకు ఓటర్ల జాబితాలో డిలేషన్స్ కరెక్షన్స్ కు ఈ అవకాశం ఉంటుందని ఎన్నికల నోటిఫికేషన్ జారీకు ముందే ఓటర్గా నమోదు చేసుకోవాలన్నారు కార్యక్రమంలో వివిధఅంగన్వాడీలకు సంబంధించిన సూపర్వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల తరుణంలో అందరూ కష్టపడి పనిచేయాలి

పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: ఎన్నికల నోటిఫికేషన్ వస్తున్న తరుణంలో మనమంతా కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు. బుధ వారం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో విజయనగరం నియో జకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంనకు ముఖ్యఅతిధిగా తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా అదితి మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ త్వరలోనే వస్తున్నం దున ఎన్నికలలో ప్రధానమైన ఓటర్ల జాబితాను పూర్తి స్థాయిలో పరిశీలించాలని, ఓటర్ల జాబితాలో ఎటువంటి తప్పులు ఉన్నా వెంటనే పార్టీ కి తెలియజేయాలని చెప్పారు. తెలుగుదేశం - జనసేన - బీజేపీ కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళు న్నందున మన ప్రాంతంలో గల ఆయా పార్టీల నాయకులను భాగస్వామ్యం చేసుకోవాలని, వారితో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గం లో గల రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ, పట్టణ/మండల స్థాయి కమిటీల నాయకులు, వార్డు/గ్రామ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్పొరేటర్ అభ్యర్థులు, ఎంపిటిసి, సర్పంచ్ అభ్యర్థులు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జ్ లు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

గృహ కార్మికులను ప్రభుత్వం ప్రత్యేక చట్టం తెచ్చి ఆదుకోవాలి

విశాలాంధ్ర-రాజాం: గృహ కార్మికులను(ఇళ్లల్లోపని చేసే మహిళలు) ప్రభు త్వం ఆదుకోవాలని ఆశాజ్యోతి డొమెస్టిక్ మహిళ యూనియన్ సభ్యులు కోరారు. బుధవారం సెయింట్ ఆన్స్ హాస్పిటల్ లో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డైరెక్టర్ సిస్టర్ హెర్డ హీల్డ్ మాట్లాడుతూ ప్రభుత్వం గృహాల్లో పనిచేస్తున్న మహిళలకు ప్రత్యేక చట్టం తేవాలని, నెల రోజుల్లో ఏదో ఒక రోజు సెలవు దినం ఇవ్వాలని, వారి ఆరోగ్యానికి భద్రత కల్పించాలని సిస్టర్ హేల్డా అన్నారు. 2012లో ఈ సంఘం ఏర్పాటు చేశామని అప్పట నుండి గృహ కార్మికుల సమస్యలపై కలెక్టర్, లేబర్ కమిషనర్ క, మున్సిపల్ కమిషనర్ కు, ప్రజా ప్రతినిధులకు గృహ కార్మికులు పడు తున్న కష్టాలను తెలియజేస్తూ అధికారులకు వినతి పత్రాలు అందజేశామని సిస్టర్ హేల్డా పాత్రికేయులు సమావేశంలో వివరించారు. ఎన్ని పర్యాయాలు అధికారులకు ఫిర్యాదు చేసిన ఏ ఒక్క అధికారి కూడా గృహ కార్మికుల సమస్యలపై ఎటువంటి చర్య తీసుకోకపోవడం చాలా విచారకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశాజ్యోతి డొమెస్టిక్ యూనియన్ మహిళలు, సభ్యులు పాల్గొన్నారు.

ధీరా సంస్థ ఆధ్వర్యంలో పది విద్యార్థులకు పరీక్షా కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-గుర్ల: మండలం లో పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు అందరకీ ధీరా సంస్థ సత్యా విద్యాసంస్థ వారు సమకూర్చిన ఎగ్జా మినేషన్ ప్యాడ్స్, జామెట్రీ బాక్సులు,పెన్నులు ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు సీతం ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశి భూషణ్ రావు చేతులమీదుగా పంపిణీ చేశారు. మండల పరిధి లో గల అన్ని ఉన్నత పాఠశాలలుకు, కేజీబీవీ కేంద్రం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా అప్పారావు, శశి భూషణ్ రావు మాట్లాడుతూ ధీర సంస్థ స్థాపించిన దగ్గరనుండి వ్యవస్థాపక అధ్యక్షుడు డా.బొత్స సందీప్ బాబు ఆధ్వర్యంలో విజయనగరం జిల్లాలోని విద్యార్థుల భవిష్యత్‌పై పలు కార్యక్రమాలు నిర్వ హించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి భాను ప్రకాష్, ఉపాధ్యాయ సిబ్బంది, సీతం ఇంజినీరింగ్ కళాశాల సిబ్బంది, ధీర సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన అభ్యర్థులు ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం: జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన అభ్యర్థులు ఉద్యోగాన్ని సద్విని యోగం చేసుకోవాలి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.శ్రీ వరం. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన నిరుద్యోగులు ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శ్రీవరం అన్నారు. జాబ్ మేళాను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో డెక్కన్ ఫైన్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ,హీరో, అపోలో ఫార్మసీ, బిఎఫ్ఐఎల్ కంపెనీలు పాల్గొన్నాయని, కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న ఆరవ సెమిస్టర్ విద్యార్థులు, డిగ్రీ పాసైన విద్యార్థులు, గుమ్మలక్ష్మీపురం పరిసర ప్రాంత నిరుద్యోగులు ఈ జాబ్‌మేళాలో పాల్గొన్నారు. ఉద్యోగాలు సాధించిన యువతను ప్రిన్సిపాల్ డాక్టర్ టి శ్రీవరం అభినందించారు. ప్లేస్మెంట్ ఆఫీ సర్ వి.కల్పన మాట్లాడుతూ ఈ మేళాకు 116 మంది అభ్యర్థులు పాల్గొనగా, 38 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. మేళాలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రామయ్య, అధ్యా పకులు శ్రీ లక్ష్మీ, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తాం

క్రాస్ ప్రోగ్రాం ప్రారంభంలో ఎంపిడివో తిరుమలరావు

విశాలాంధ్ర-జామి: మండలంలోని 25 పంచాయతీ పరిదిలో ఎటువంటి తాగునీటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నామని ఎంపిడివో తిరుమలరావు తెలిపారు. బుధవారం రానున్న వేసవి నేపధ్యంలో నిర్వహించే క్రాష్ ప్రోగ్రాంను జెడ్‌పిటిసి గొర్లె సరయు చేతుల మీదుగా ప్రారంబించారు. వేసవిలో నీటి కొరత ఉండే ప్రాంతాలను ముందుగా గుర్తించి తగిన చర్యలు చేపడుతు న్నామన్నారు. అన్ని గ్రామాలలో మోటార్‌ల మరమ్మత్తులను వెంటనే చేస్తున్నామన్నారు. చేతిబోర్లు ఎక్కడైనా రిపేర్లు వచ్చినా వెంటనే క్రాస్ ప్రోగ్రాంలో మరమ్మతులు జరుగుతుందన్నారు. ఇందుకు సంబం దించి మెకానిక్‌లతో కూడిన వాహనం ప్రతీ గ్రామానికి వెళుతుందని, ఆయాగ్రామాల ప్రతినిధులు తాగునీటి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఇవోపిఆర్‌డి శ్రీదేవి,ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ రొంగలి ఝాన్సీ, మండల వైసీపీ అధ్యక్షుడు గొర్లె రవికుమార్ , వైస్‌ఎంపిపిప్రతినిధి ఎన్నింటి శేషు సిబ్బంది పాల్గొన్నారు.

టిఆర్‌ఈఐఎల్ఏ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-బెలగాం: పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న డిఐఈఓ కార్యాలయంలో డిఐఈఓ డి.మంజుల వీణచే మీదుగా ట్రైబల్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ లెక్చరర్స్ అసోసియేషన్ (టిఆర్ ఈఐఎల్ఏ) డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో టిఆర్‌ఈఐఎల్ఏ స్టేట్ ట్రెజరర్ గణపతి నాయుడు, అధ్యాపకులు జాగాన శ్రీనివాసరావు, ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల అసోసియేషన్ సభ్యులు ఆకుల రాజు, తెర్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గజపతినగరం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతినగరం మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి అధ్యక్షతన ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బుధవారం నిర్వహించిన మండల క్లస్టర్ ఇంచార్జిలు భూత్ ఇన్చార్జిలు యూనిట్ ఇన్చార్జిలు మండల ముఖ్య నాయకులతో తెలుగుదేశం-బిజెపి-జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రూప్ రాజకీయాలు చేయొద్దని ప్రతి ఒక్కరు పార్టీ కోసం పనిచేయాలని చెప్పారు కార్యక్రమంలో మధుపాడ మాజీ సర్పంచ్ లంక బంగారునాయుడు బూడిపేట మాజీ సర్పంచ్ అప్పల రాము తుమ్మకపల్లి మాజీ సర్పంచ్ గోవిందరావు క్లస్టర్ కోఆర్డినేటర్ డాకి నారాయణప్పడు కింగ్ మాజీ సర్పంచ్ మజ్జి రామునాయుడు మండల పార్టీ ఉపాధ్యక్షులు మజ్జి గోవింద గంట్యాడ మాజీ ఎంపీపీ కొండలరావు రామన్నపేట సర్పంచ్ అరుణ పాతభగ్గం మాజీ సర్పంచ్ లంక చిన్నమనాయుడు మరుపల్లి టిడిపి నాయకులు లంక సత్యనారాయణ పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరం కోవెల వీధికి చెందిన బాలి గౌరీ(36) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పెళ్లి జరిగి ఆరేళ్లయినా పిల్లలు పుట్టకపోవడంతో, అలాగే మూల వ్యాధి బాధతో సతమతమవుతున్న సందర్భంగా మనోవేదన చెంది మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. సంఘటనా స్థలానికి గజపతినగరం ఎస్సై యు.మహేష్ చేరుకొని చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జాగరపు రామనాయుడు విగ్రహావిష్కరణ



విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని సోంపురం గ్రామానికి చెందిన రాజకీయ కురువృద్ధుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కీర్తి శేషులు జాగ్రత్త రామనాయుడు విగ్రహ ఆవిష్కరణ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ విగ్రహావిష్కరణలో పాల్గొన్న శృంగవరపుకోట నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి మాట్లాడుతూ రామనాయుడు అకాల మరణం మాకు పార్టీకి తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో సోంపురం గ్రామ టీడీపీ అధ్యక్షులు గొర్రిపోటు రాము, మండల మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి,నాయకులు జాగరపు రాము,జాగరపు దేముడు,నెక్కల సత్యనారాయణ,మళ్ళ రమణ, నెక్కలకృష్ణ, సంజయ్‌నాయుడు, పెద్దలు నాయకులు,తదితరులు పాల్గొన్నారు

మన్యంలో తాగునీరు సమస్యను పరిష్కరించండి



విశాలాంధ్ర-సీతంపేట: మండల సమావేశం స్థానిక వైటీసీ కేంద్రంలో బుధవారం ఎంపీపీ బిడ్డిక ఆది నారాయణ, ఎంపీడీవో గీతాంజలి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక సర్పం చులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి పాల్గొని వారి సమస్యలను తెలిపారు. ధోనిభాయ్ సర్పంచ్, వెంకునాయుడు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో వేసవి తాపానికి త్రాగునీరు సమస్య ఏర్పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, పూర్తిస్థాయిలో తాగునీరు సదుపాయం గిరిజన గ్రామాలకు కల్పించి పెండింగ్ పనులు పూర్తిచేయాలన్నారు, అనంతరం ధారపాడు సర్పంచ్ సుందరమ్మ మాట్లాడుతూ గృహ నిర్మాణ పనులు చేపట్టిన లబ్ధిదారులకు బిల్లులు పూర్తి స్థాయిలో చెల్లించాలని కోరారు. ఈ సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరిస్తామని ఎంపీపీ తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి ప్రతినిధి సవర రాము, సర్పంచులు, ఎంపీటీసీలు , అధికారులు పాల్గొన్నారు.

నామినేషన్ల చివరి రోజు వరకు ఓటరుగా నమోదు కావచ్చు

విశాలాంధ్ర - పార్వతీపురం : ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల చివరి రోజు వరకు ఓటరుగా నమోదు కావడానికి ఫారం 6 సమర్పించవచ్చని జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఎన్నికల సంబంధిత అంశాల పట్ల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు సజావుగా ప్రశాం తంగా నిర్వహించుటకు అన్ని చర్యలు తీసుకున్నామని ఆమె స్పష్టం చేశారు. తుది ఓటరు జాబితా ప్రకటన అనంతరం అందిన పిర్యాదులు, మీడియా నివేదికల ఆధారంగా విచారణ జరిపి 1305 తొలగింపులు చేపట్టడం జరిగిందని వాటిలో పాల కొండ నియోజక వర్గంలో 914, కురుపాం నియోజక వర్గంలో 338, పార్వతీ పురం నియోజక వర్గంలో 355, సాలూరు నియోజక వర్గంలో 88 ఉన్నాయని వివరించారు. జిల్లాలో 769 లొకేషన్లలో 1031 పోలింగు కేంద్రాలు ఉన్నాయని ఆమె చెప్పారు. ఈ సమావేశంలో ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి తామరఖండి వెంకట రమణ, సిపిఐ (ఎం) ప్రతినిధి రెడ్డి వేణు, వై ఎస్ ఆర్ సిపి ప్రతినిధి సి హెచ్ సంతోష్ కుమార్, లోక్ సత్తా ప్రతినిధి కొత్తకోట పాపా రావు తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి సమక్షంలో వైసీపీలో చేరికలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : తెలుగుదేశం పార్టీలో తమకు ఎటువంటి సహాయం జరగలేదని, నిరాశ నిస్పృహలతో పార్టీని వీడి వైసీపీలో చేరుతున్నట్లు బొబ్బాది పేట, పోలయ్య పేటకు చెందిన టిడిపి కార్యకర్తలు తెలిపారు. బుధవారం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీకి చెందిన 25 కుటుంబాల వారు వైసీపీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. వారందరికీ పార్టీ కండువాలను వేసి కోలగట్ల సాదరంగా ఆహ్వానించారు. నేటి నుండి కుటుంబ సభ్యుల వలె ఉంటారని, ఎప్పుడు ఎటువంటి అవసరమైన అందించేందుకు తాను సిద్ధంగా ఉంటానని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా వైసీపీ తీర్థం పుచ్చుకున్న కార్యకర్తలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తెలుగుదేశం పార్టీలోనే ఉన్నామని, అయితే అక్కడ ఎవరూ పట్టించుకున్న నాథుడే లేరని అన్నారు. తమ గోడును ఎవరికి వెలుబుచ్చుకోవాలో తెలియని పరిస్థితి నెలకొందని అన్నారు. కార్పొరేటర్ బోనెల ధనలక్ష్మిని సంప్రదించగా పార్టీలోకి ఆమె ఆహ్వానించారని తెలిపారు. దీంతో ఈరోజు కోలగట్ల సమక్షంలో తామంత వైసీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. అనంతరం కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అందిస్తున్న వైసిపి కి ఆకర్షితులై అనేకమంది పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారని అన్నారు. ఎవరికి ఎటువంటి సహాయం అవసరం ఉన్న తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పారు. ప్రజా సేవ చేసేవారికే గుర్తింపు ఉంటుందని, అందువలన నిరంతరం ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని అందుకే అందరి అభిమానాన్ని పొందగలుగుతున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బోనెల ధనలక్ష్మి, డివిజన్ ఇంచార్జి వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

కీటకజనిత వ్యాధుల నియంత్రణకు చర్యలు

విశాలాంధ్ర - బెలగాం : కీటకజనిత వ్యాదుల నియంత్రణకు వార్షిక కార్యాచరణ ప్రణాళికపై విజయవాడలో నిర్వహించిన సమావేశానికి పార్వతీపురం మన్యం జిల్లా నుండి జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు తన వైద్య బృందంతో హాజరయ్యారు. సోమవారం, మంగళవారం రెండు రోజులు ఎన్విబిడిసి ఉపసంచాలకులు ఎటి రామనాథరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మలేరియా, డెంగ్యూ మొదలైన కీటకజనిత వ్యాదుల నియంత్రణకు 2024 సం.పు కార్యాచరణ, ప్రణాళికా విధి విధానాలను వివరించారని ఆయన తెలిపారు. గత మూడు సంవత్సరాల జిల్లా నివేదికల ఆధారంగా ఈ సంవత్సరం వ్యాధికాలం (ఎపిడెమిక్ పీరియడ్) అంతటికీ సరిపడా కీటకనాశన మందులు, వ్యాధి నిర్ధారణ పరీక్షల కిట్లు, వ్యాధి నివారణ మందులు, ఐఆర్ఎస్ స్ప్రేయింగ్ నిర్వహించాల్సిన గ్రామాలు తదితర వివరాల సమగ్ర నివేదికలు ధృవీకరించబడినవని అన్నారు. క్షేత్ర స్థాయిలో దోమలు వృద్ధి చెందే స్థావరాలను గుర్తించడంపై ఎక్కువగా దృష్టి సారించాలని, ఫీవర్ సర్వే చేపడుతూ ఉండాలని, సమన్వయ శాఖల అధికారులు, సిబ్బందితో కలసి నివారణ చర్యలు చేపట్టాలని, డ్రైడే పాటించేలా ప్రజల్లో మరింతగా అవగాహన పెంపొందించాలని, అందుకు అవసరమైన వినూత్న పద్ధతులు అవలంబించాలని తెలిపారు. అనంతరం జిల్లా నివేదికల రికార్డులు పరిశీలించారని తెలిపారు. ఈ సమావేశానికి ఆయతో పాటు జిల్లా నుండి ఎఎంఓ సూర్యనారాయణ, జిల్లా విబిడి కన్సల్టెంట్ రామచంద్ర హాజరయ్యారని తెలిపారు.

ఆదివాసీ యువత భవిష్యత్తు కోసం ఎమ్మెల్యేగా పోటీకి 'సిద్ధం'

విశాలాంధ్ర - కురుపాం : కురుపాం ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గం ఏర్పాటైన నుంచి నేటివరకు ఎందరో ఎమ్మెల్యేలుగా మంత్రులు గా బాధ్యతలు చేపట్టిన ఇంకా ఏజెన్సీ ప్రాంతంలో రహదారి, త్రాగు నీరు, ఇతర మౌలిక సదుపాయాల కు నోచుకోని గిరిజన గ్రామాలు ఎన్నో ఉన్నాయని కురుపాం నియోజకవర్గంలో శతశాతం అభివృద్ధి కోసం, ఆదివాసీ యువత భవిష్యత్తు కోసం తాను ఈధఫా 2024 సాదారణ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని హిజ్రాలు సంఘం నాయకులు అడ్డాకుల గీతా రాణి అలియాస్ ప్రసాద్ తెలిపారు. నియోజకవర్గంలో ఆదివాసీ యువత ఉద్యోగం ఉపాధి అవకాశాలు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతుండటాన్ని తాను గుర్తించానని అన్నారు. శారీరక వైకల్యం ఉన్న తాను ఎన్నో రకాల ఇబ్బందులు పడి తన లాంటి వారు ఇబ్బందులు పడకూడదని భావించీ హిజ్రాలు సంఘం ఏర్పాటు చేసి దానిని జిల్లా, రాష్ట్ర స్థాయి సంఘాలు ప్రతినిధులు తో అనుసంధానం చేసి అనేక సంక్షేమ పథకాలను, ఉపాధి శిక్షణ లు , వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు డిగ్రీ సిఎం పూర్తి చేసి హిజ్రాలు సంక్షేమం కోసం చేసిన అనేక కార్యక్రమాలును గుర్తించి వివిధ సంస్థలు అవార్డులను ప్రధానం చేసారని అన్నారు.కురుపాం ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ కులం జాతాపులో పుట్టిన తనకు ఐదు మండలాల్లో సత్సంబంధాలు ఉన్నాయని, అలాగే వేలాది మంది స్నేహితులు, హిజ్రాలు మద్దతు సంపూర్ణ మద్దతు ఉందని తెలిపారు.రాజకీయ పార్టీలు అవకాశం ఇస్తే పార్టీ తరపున లేకపోతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు.

లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీ దేశ చరిత్రలోనే ప్రధమం
ఎమ్మెల్యే కడుబండి, ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : లబ్దిదారులకు చెందిన ఇళ్లస్థలాలకు రిజిస్ట్రేషన్ చేసి పట్టాలు అందజేసే ప్రక్రియ దేశంలోనే ఒక చరిత్ర అని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోట ఎంపీడీఓ కార్యాలయంలో తహశీల్దార్ కిరణ్ కుమార్ అధ్యక్షతన మహిళా లబ్ధిదారులకు రిజిస్టర్డు పట్టాలు పంపిణీ కార్యక్రమం బుధవారం మధ్యాహ్నం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ రిజిస్టర్ పట్టాలను అత్యవసర పరిస్థితుల్లో మహిళలు బ్యాంకులో కుదువపెట్టి రుణాలు తీసుకోవచ్చని, అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వం ఇచ్చిన గడువు ముగిశాక అమ్ముకోవచ్చన్నారు. అయితే మీ కుటుంబాలతో ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లలో హాయిగా గడపాలని హితవుపలికారు. ఇక పథకాలన్నీ మహిళల పేరిటనే ప్రభుత్వం ఇస్తోందని, దీనికి కారణం మహిళలు కుటుంబ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తారనే ముఖ్యమంత్రి జగనన్న మంచి ఉద్దేశ్యం అన్నారు. మహిళలు తిరిగి పురుషులకు డబ్బులు ఇచ్చే పరిస్థితి ఈ ప్రభుత్వం కల్పించిందన్నారు. (ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే 31 లక్షల మంది పేదలకు రిజిష్టర్డ్ ఇళ్ల పట్టాలు ఇచ్చే బృహత్తర కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. దేశ చరిత్రలోనే మన రాష్ట్రంలో తొలిసారి ప్రభుత్వం పేదలకు ఇంటి స్థలాల రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్ చేస్తున్నట్లు తెలియజేసారు. ఇళ్ల స్థలాలపై లబ్ధిదారులకే సర్వహక్కులు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జీసీసీ రాష్ట్ర చైర్మన్ శోభ స్వాతిరాణి, ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, జెడ్పీటిసి ఎమ్.వెంకటలక్ష్మి, వైస్ ఎం.పి.పిలు ఇందుకూరి సుధారాజు, పినిశెట్టి వెంకటరమణ, ఎస్.కోట మేజర్ పంచాయితీ సర్పంచ్ జి.సంతోషికుమారి, పోతనాపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకటరావు, చామలాపల్లి సర్పంచ్ జె.సూర్యారావు, ఎం.పి.టి.సిలు మజ్జి దేవి, వాకాడ సింహాచలం, మండలంలోని పలువురు ఇతర ప్రజా ప్రతినిధులు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

ఉమ్మడి అభ్యర్థి మాధవిని గెలిపిస్తాం : జనసేన మండల అధ్యక్షుడు అప్పడుదొర

విశాలాంధ్ర - పూసపాటిరేగ : జనసేన పార్టీ కార్యాలయంలో అత్యవసర సమావేశం అయ్యారు.ఈ సమావేశంలో జనసేన-తెలుగు దేశం-బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి లోకం మాధవి గెలుపు కోసం అనుసరించాల్సిన అంశాలపై చర్చించారు. ఈ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో జనసేన నాయకులు పొత్తులో ఉన్న పార్టీలతో పరస్పరం సహకరించుకుని, ప్రచా రంలో అనుసరించాల్సిన విధానాలను కూలంకషంగా చర్చించడం జరిగింది. మండల కేడరుకు అన్ని రకాలుగా అందుబాటులో ఉంటామని ఎటువంటి ఒత్తిడికిలోను కాకూడదని శక్తివంఛన లేకుండా పని చేయాలని కేడరులో నూతన ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు జలపారి అప్పడుదొర (శివ), రాష్ట్ర మత్స్యకార వికాస విభాగం కార్యదర్శి కారి అప్పలరాజు, సీనియర్ నాయకులు బూర్లె విజయశంకర్, గుడివాడ జమరాజు, పానీ రాజు, కొలచిన రమేష్, బూర సతీష్, బాసి దుర్గ,బావిశెట్టి నారాయణరావు, దుక్క అప్పలరాజు, రాలి రమణ, మాదేటి ఈశ్వర్రావు, కోట రాజారావు, పిన్నింటి ప్రమోద్, వాళ్ళే సంతోష్, పిన్నింటి సంతోష్, చిరియాల రామచంద్ర, లెంక సురేష్, కిలారి రమేష్, పరిధిలోని జనసైనికులు వీరమహిళలు, జనసేన నాయకులు, క్రియాశీలక సభ్యులు మరియు జనసేవకులు (వలంటీర్లు) పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు సంజీవిని

విశాలాంధ్ర - నెల్లిమర్ల : సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు సంజీవిని వంటిదని ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు వెల్లడించారు. నెల్లిమర్ల మండలం మొయిదలో వివిధ రోగాలతో చికిత్స పొందిన కుటుంబ సభ్యులకు బుధవారం మధ్యాహ్నం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్సీ సురేష్ బాబు అందజేశారు. ఈ సందర్భంగా 10 చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, సర్పంచులు అట్టాడ కృష్ణ, రేవళ్ల శ్రీనివాసరావు, నాయకులు దవళ లక్ష్మణరావు పాల్గొన్నారు.

నాలుగో విడత చేయూత నిధులపై సమావేశం

విశాలాంధ్ర - సీతానగరం : వైఎస్సార్ చేయూత పథకం నాలుగో విడత నిధులు విడుదల కార్యక్రమం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నేడు గురువారం సాయంత్రం జరుగుతోందని ఎంపిడిఒ ఈశ్వరరావు, వెలుగు సహాయ ప్రోగ్రామ్ అధికారి తేలు శ్రీరాములునాయుడు చెప్పారు. ఎమ్మెల్యే జోగారావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చేతుల మీదుగా ప్రారంభం చేస్తారని తెలిపారు. ఆయనతోపాటు జిల్లా వెలుగు పథక సంచాలకులు సత్యంనాయుడు, మండల ప్రజా ప్రతినిదులు,అధికారులు,మహిళలు పాల్గొంటారని తెలిపారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే మూడుసార్లు 45ఏళ్ల దాటిన మహిళలకు రూ.18, 750/-రూపాయల చొప్పున జమచేసిన సంగతి తెలిసిందేనని చెప్పారు.మండలంలోని కొత్తవారు 472మంది, పాతవారు 4958మంది కలిపి 5430మందికి 10.18కోట్ల రూపాయల నగదును జమ చేయడం జరుగుతుందని తెలిపారు.సోమవారం జరిగే సమావేశానికి 5430 మంది మహిళలు తప్పనిసరిగా హాజరు కావాలని పిలుపునిచ్చారు.

ఈనెల 15 నుండి 17 వరకు ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : సంగీత కళాశాల రంజని థియే టర్ ఎదురుగా ఉన్న ఎల్లమ్మ తల్లి జాతర ఉత్సవాలు ఈ నెల 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహించనున్నామని పూజారి బంటుపల్లి వెంకట్రావు తెలిపారు. ఎల్లమ్మ సిరులు ఉత్సవాలు సంబంధించి గోడ పత్రికలను బుధవారం దేవాలయం వద్ద ఆవిష్కరించి మీడియాతో మాట్లాడారు ఈనెల .16వ తేదీన తోలేళ్ల ఉత్సవం, 17వ తేదీన సిరిమాను మహోత్సవం జరుగుతుందన్నారు. ఉత్సవాలను భక్తులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. 15వ తేదీన ఎల్లమ్మ తల్లి జీవిత చరిత్ర హరికథ గానం, 16వ తేదీన ముత్యాలమ్మ తల్లి బుర్రకథ, 17వ తేదీన రేలా రేలా జానపద కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ మీడియా సమావేశంలో అధ్యక్షుడు నాని, సన్యాసిరావు, సత్తిబాబు, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

బొద్దిడిలో 5 రోజుల జాతర మహోత్సవాలు

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : గుమ్మలక్ష్మీపురం మండలం, దుమ్మంగి గ్రామ పంచాయతీ, బొద్దిడి జంక్షన్ వద్ద శ్రీ శ్రీ శ్రీ పంచవర్ణేశ్వర స్వామి వారి ఆలయం లో ఈనెల 15 తేదీ నుండి 19వరకు జరుగు పంచమ రాత్రి జాతర మహోత్సవాన్ని ప్రజలు జయప్రదం చేయాలని దుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్ కోరారు. 15వ తేదీన శ్రీశ్రీశ్రీ పంచవర్ణేశ్వర స్వామి తీర్థ ప్రసాదాలను స్వీకరించి ఐదు రోజులపాటు జరిగే జాతర మహోత్సవాలను జయప్రదం చేయాలని అన్నారు. అలాగే ఐదు రోజుల పాటు జరిగే పలు సాంస్కృతిక కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ మేరకు ఏజెన్సీ కళింగ వైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

రేపు బిఎస్ఎన్ఎల్ వినియోగదారుల సదస్సు

విశాలాంధ్ర - బెలగాం : బిఎస్ఎన్ఎల్ వినియోగదారుల హక్కులు, సేవలపై శుక్రవారం మధ్యాహ్నం 3. గంటలకు పార్వతీపురం (బిఎస్ఎన్ఎల్) టెలిఫోన్ ఎక్స్చేంజ్ వద్ద సదస్సు నిర్వహించనున్నట్లు శ్రీకాకుళం బిజినెస్, ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ ఆడమ్ గొల్లమూడి బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో టెలికామ్ రెగ్యులేటరీ అథా రిటీ ఆఫ్ ఇండియాలో రిజిస్టర్ అయిన కన్స్యూమర్ అడ్వొకేసీ గ్రూప్ మెంబెర్స్ పరిశీలకులుగా పాల్గొంటారని, పార్వతీపురం మన్యం జిల్లా బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు ఈ సదస్సును ఆన్లైన్లో దిగువ ఇవ్వబడిన లింక్ ద్వారా కానీ లేదా ఆఫ్లైన్లో కానీ పాల్గొని తమ సమస్యలు, సలహాలు తెలియజేయాలని కోరారు.

6వ తరగతి, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - వేపాడ : మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కు నాయుడుపేటలో గల కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో 6వ తరగతి మొదటి ఇంటర్ ప్రవేశాలకు ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు పాఠశాల ప్రత్యేక అధికారి కిరణ్మయి తెలిపారు. ఈ మేరకు 2024-25 విద్యాసంవత్సరం నకు సంబంధించి ఇంటర్మీడియట్ సి.ఎస్.ఇ గ్రూపు అలాగే 6వ తరగతికి తేదీ.12.03.2024 నుండి 11.04.024 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు.

గ్రూప్-1 పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగరంలో మార్చి 17వ తేదీన జరగనున్న గ్రూప్-1 రాతపరీక్ష నిర్వహణకు సంబంధించి ఆయా కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లను ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ బి.సహదిత్ వెంకట్ త్రివినాగ్ బుధవారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశాల మేరకు ఆయా కేంద్రాలకు వెళ్లి పరీక్ష కేంద్రాల వద్ద వున్న వసతులపై ఆరా తీశారు. నగరంలోని ఆర్.కె.జూనియర్ కళాశాల, గాయత్రీ డిగ్రీ కళాశాల, శ్రీనివాస జూనియర్ కళాశాల, శ్రీచైతన్య డిగ్రీ, పి.జి.కళాశాల తదితర 14 కేంద్రాలను ఆయన పరిశీలించారు.

ప్రతిపక్షాలు మాయి మాటలు నమ్మి మోసపోవద్దు : ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి

విశాలాంధ్ర - కొమరాడ : రానున్న ఎన్నికల్లో ప్రతిపక్షాలు మాయ మాటలు నమ్మి మోసపోవద్దని మాజీ ఉప ముఖ్య మంత్రి కురుపాం శాసన సభ్యురాలు పాముల పుష్ప శ్రీవాణి బుధ వారం కొమరాడ మండల కేంద్రంలో వైయస్సార్ కాంతి పథకం ఆధ్వర్యంలో వైఎస్ఆర్ చేయూత చెక్కులు కొమరాడ మండలంకి సంబంధించి నాలుగో విడత చేయూత కార్యక్రమం ప్రారంభించారు ముందుగా జ్యోతి వెలిగించి కార్యక్రమం మొదలు పెట్టారు డిఆర్డిఏ ఇన్చార్జి పీడి వై సత్యం నాయుడు మండలానికి సంబ ంధించిన వైఎస్ఆర్ చేయూత నిధులను నివేది కలుగా వినిపించారు మొత్తం 4611 మహిళా సంఘ సభ్యులకు 8 కోట్ల 65 లక్షలు మంజూరు అయిందని తెలిపారు ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఉప ముఖ్య మంత్రి వర్యులు కురుపాం నియోజకవర్గం శాసనసభ్యురాలు పాముల పుష్ప శ్రీవారి చేతుల మీదుగా వైయస్సార్ చేయూత చెక్కులను ఆమె చేతుల మీదుగా మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమం సందర్భంగా పుష్ప శ్రీవాణి మాట్లా డుతూ మహిళలు అన్ని రంగాల్లో ప్రాధాన్యం ఇచ్చే ఆర్థికంగా అభివృద్ధి చెందే ప్రోత్సహించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో మరోసారి నిండు మనసుతో ఆశీర్వదించాలని ఆమె కోరారు అక్క చెల్లెమ్మలకు ఆర్థికంగా చేయూత వారి జీవితాల్లో వెలుగు నింపేందుకు వైయస్సార్ చేయూత సంక్షేమ పథకాలు ముఖ్యంగా ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీ నెంవేరుస్తున్నారని జగనన్న పాలనలో మహిళలు అన్ని రంగాల్లో అన్ని పదవుల్లో స్థానం కల్పిస్తామని అంతేకాకుండా సంక్షేమం పథకాలు నేరుగా వారు బ్యాంక్ ఎకౌంట్ ఖాతాలో జమ చేస్తున్నారని మాట ఇస్తే మనం తిప్పని నైజం జగనన్నదని అన్నారు మహిళలు సాధికార లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం పని చేస్తుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి శ్యామల జడ్పిటిసి సభ్యురాలు ద్వారపురెడ్డి లక్ష్మి వైసిపి పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ద్వారపూడి జనార్ధన వైస్ ఎంపీపీ అన్నపూర్ణ రెండో వైస్ ఎంపీపీ నంగి రెడ్డి శరత్ బాబు కొమరాడ సర్పంచ్ సిరికి, గంగమ్మ అలాగే డిఆర్డిఏ ఇంచార్జ్ పిడి సత్యనారాయణ కొమరాడ ఎంపీటీసీ సభ్యురాలు మరడాన అశ్విని కొమరాడ పి ఎస్ సి ఎస్ అధ్యక్షులు మరడాన సూరపనాయుడు పిఎస్ సిఎస్ అధ్యక్షులు గోపాలకృష్ణ మాజీ డిసిఎం అధ్యక్షులు కళింగ మల్లిబాబు ఎంపీడీవో ఎం మల్లికార్జునరావు వెలుగు ఇంచార్జ్ ఏపిఎం వెంకటరమణ గ్రామ సచివాలయం సిబ్బంది సీసీలు ఈవో ఏలు మహిళలు, పలు పంచాయతీలు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో ఎస్ఐ ఎం.రాజేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లాఎస్పీ, అదనపు ఎస్పీ, పార్వతీపురం సబ్ డివిజన్ ఏఎస్పీ, సర్కిల్ అధికారి, ఇతరజిల్లా అధికారుల అదేశాలు, సూచనలు మేరకు త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు శాంతి యుతంగా ఉండి నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకునేల ప్రజలను చైతన్యం కల్పిస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో ఇప్పటికే పెద్దఎత్తున బైండోవర్ కేసులను నమోదు చేసినట్లు చెప్పారు. ప్రజా స్వామ్యంలో ఓటు హక్కును ఆయుధంగా గుర్తించ బడినందున అంతా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల జరిగిన మరుక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వస్తుందని తెలిపారు. గ్రామాల్లోచిన్న చిన్న తగాదాలు, గొడవలు ఏర్పడితే కేసులు నమోదు చేస్తామని చెప్పారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరగ నున్నందున ప్రజలు శాంతియుత వాతావరణం కల్పించాలన్నారు. గ్రామాల్లో నిరంతరం నిఘా ఉంటుందని తెలిపారు. గతంలో కేసులు ఉన్నవారిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగు తుందన్నారు. ఇదిలా ఉండగా వాహనాల తనిఖీలు ముమ్మరంగా చేస్తామని చెప్పారు. మద్యం అక్రమ రవాణాపై, మద్యంతాగి వాహనాలు నడిపే వారిపై, ఓపెన్ డ్రింకింగ్ చేసేవారిపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ఒకటి రెండు రోజుల్లో నోటిఫికేషన్ రానున్నందున తమశాఖ పరంగా అన్నిరకాల చర్యలు తీసుకోవడానికి గ్రామాల్లో ముందస్తు సందర్శనలు చేసినట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు దృష్ట్యా యువత గొడవలకు దూరంగా ఉండాలని కోరారు. అన్ని గ్రామాల్లో ముందస్తుగా పెద్ద ఎత్తున బైండోవర్ కేసులను నమోదు చేసినట్లు తెలిపారు. గతంలో జరిగిన వివిధ ఎన్నికల్లో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజలు సహ కారాన్ని అందించాలని కోరారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహ కరించాలని కోరారు. నోటిఫికేషన్ విడుదల జరిగాక ఎన్నికల అధికారుల ఆదేశాలు తూ.చ తప్పక పాటించి అమలు చేస్తామని చెప్పారు.

కూరగాయల మార్కెట్ అభివృద్ధికి చర్యలు

విశాలాంధ్ర - రామభద్రపురం : మండల కేంద్రంలో ఉన్న కూరగాయల మార్కెట్ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు. బుధవారం సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు గ్రామ పెద్దలతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు మార్కెట్ అసౌకర్యాలు నడుమ కొట్టుమిట్టాడుతుందని అన్నారు. మార్కెట్ అభివృద్ధి నిమిత్తం మంచినీరు, ఫ్లోరింగ్ తదితర సౌకర్యాలు ప్రస్తుతం కల్పిస్తున్నామని అన్నారు. దశలవారీగా మార్కెట్ను అభివృద్ధి చేయడమే గ్రామ పెద్దలు ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో , ఎంపీటీసీ వసంతల తిరుపతిరావు మజ్జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకే క్రాష్ కార్యక్రమం



విశాలాంధ్ర - భోగాపురం : నీటి ఎద్దడి నివా రణకే క్రాష్ కార్య క్రమం ప్రభు త్వం నిర్వహిస్తుందని ఎంపీపీ కుమారి ఉప్పాడ అనుషా రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో క్రాష్ కార్యక్రమానికి ఆమె పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. గ్రామాలలో వేసవి కాలం దృష్ట్యా, నీటి ఎద్దడి తగ్గించేందుకు గాను, ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఎంపీపీ ఈ కార్యక్రమం ను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ నిధుల నుండి 5 లక్షలు విలువైన బోర్ మెటీరియల్ తో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎంపీపీ సలహాదారు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, జెడ్పిటిసి సభ్యులు ప్రతినిధి పడాల భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మార్చి 18 నుండి పదోతరగతి పరీక్షలు

విశాలాంధ్ర - విజయ నగరం టౌన్ : జిల్లాలో పదో తరగతి పరీక్షల సజావుగా నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్కుమార్ వెల్లడించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టామన్నారు. మార్చి 18వ తేదీ నుంచి జిల్లాలోని 129 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయని ఇందులో మొత్తం 27,178 మంది విద్యార్థులు హాజరు కానున్నట్టు పేర్కొన్నారు. వీరిలో 23,828 మంది విద్యార్థులు రెగ్యులర్ విద్యార్థులు కాగా 3350 మంది ప్రైవేటు విద్యార్థులు వున్నట్టు చెప్పారు. పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపడుతున్నామని, తగిన ఫర్నిచర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు, ప్రాథమిక చికిత్స తదితర ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ప్రతిరోజూ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరుగు తాయన్నారు. పరీక్ష ప్రారంభమైన సమయం నుంచి అరగంట వరకు అంటే ఉదయం 10 గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులను అనుమతిస్తారని చెప్పారు. హాల్టిక్కెట్ చూపినట్లయితే బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు అనుమతిస్తారని చెప్పారు. పదో తరగతి పరీక్షల హాల్ టిక్కెట్ పొందిన అభ్యర్థులంతా తమ పేరు, పుట్టినతేదీ, ఫోటో, సబ్జెక్టులు మొదలైన అన్ని వివరాలను నిశితంగా ధృవీకరించాలని, ఏదైనా వ్యత్యాసం ఉన్నట్లయితే పాఠశాల ప్రదానోపాధ్యాయుడిని లేదా ప్రిన్సిపాల్ను సంప్రదించాలన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి తప్పనిసరిగా హాల్టిక్కెట్ తీసుకువెళ్లాల్సి ఉంటుందని, హాల్టిక్కెట్ తీసుకెళ్లడంలో విఫలమైతే పరీక్షలు రాసేందుకు అనుమతించరని చెప్పారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ విధించనున్నట్టు చెప్పారు. విద్యార్థులు తమ వెంట పరీక్ష రాసేందుకు అవసరమైన పెన్ను, పెన్సిల్ వంటి స్టేషనరీ సామాగ్రి తెచ్చేందుకు అనుమతి ఇస్తామన్నారు. పదో తరగతి పరీక్షలకు సంబంధించిన సమాచారాన్ని తెలిపే నిమిత్తం తమ కార్యాలయంలో 9000945346 మొబైల్ నెంబరుతో ఒక హెల్ప్లైన్ ఏర్పాటు చేశామని, కార్యాలయ వేళల్లో ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చన్నారు.

ఎంపి స్థానాన్ని తూర్పు కాపులకు కేటాయించాలని డిమాండ్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : తూర్పు కాపులు అధికంగా ఉన్న విజయ నగరం జిల్లాలో ఎంపీ స్థానాన్ని తూర్పు కాపులకు కేటాయించాలని తూర్పు కాపుల సామాజిక వేదిక అధ్యక్షుడు రొంగలి రామారావు, ఉపాధ్యక్షులు అంబల్ల అప్పల నాయుడు, మజ్జి అప్పారావు డిమాండ్ చేశారు. తూర్పు కాపులు సామాజిక వేదిక భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి నేటి వరకు తూర్పు కాపులు అనగద్రొక్క బడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెనుకబడిన జాతికి చెందిన తూర్పు కాపులను ఎల్లప్పుడూ బడుగు జాతులగానే చూస్తు న్నారే తప్ప పాల నాధికారాన్ని ఇచ్చేందుకు రాజకీయ పార్టీలు ముందుకు రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పాలనాధికారాన్ని అగ్రజాతుల చేతుల్లో ఉంచుకొని బీసీ వర్గాలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లాలో తూర్పు కాపులూప్ అధికంగా ఉన్నప్పటికి విజయనగరం ఎంపీ స్థానాన్ని కొన్ని పార్టీలు తూర్పు కాపు సామాజిక వర్గానికి కేటాయించకుండా అన్యాయం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన నియోజకవర్గాలను మేము అడగడం లేదని, న్యాయబద్ధంగా తూర్పు కాపులు అధిక సంఖ్యలో ఉన్న నియోజక వర్గాలను తూర్పు కాపులు కేటాయించాలని కోరుతున్నామని విజ్ఞప్తి చేశారు. అయితే కొన్ని రాజకీయ పార్టీలు ఎప్పుడు అగ్ర కులాలకే ప్రాధాన్యతనిస్తూ తూర్పు కాపులకు మొండి చేయి చూపిస్తు న్నాయని ఆరోపించారు. రాజకీయ పార్టీలు ప్రతి ఎన్నికలలో తూర్పు కాపులకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వకుండా అగ్రకులాలకు, ఇతర కులాల వారికి ప్రాధాన్యతనిస్తూ తూర్పు కాపులను బానిసలుగానే చూస్తున్నారని మండి పడ్డారు. ఇప్పటికైనా ఆయా పార్టీలు వారు తూర్పు కాపులు ప్రాధాన్యతను గుర్తించి ఎంపి స్థానాన్ని తూర్పుకాపులకు కేటాయించని పక్షంలో తూర్పు కాపుల ఆగ్రహానికి గురువ్వక తప్పదని హెచ్చరించారు. ఇంకా సమయం ఉన్నందున ఇప్పటికైనా ఆ పార్టీలు విజయనగరం ఎంపీ స్థానాన్ని తూర్పు కాపులలో ఆర్థిక బలం, అంగ బలం ఉన్న వారికి కేటాయించాలని, అలా జరగని పక్షంలో తదుపరి చర్యలకు తామంతా సిద్ధ మవుతామని హెచ్చరించారు. ఈ సమా వేశంలో తూర్పు కాపు సామాజిక వేదిక వైస్ ప్రెసిడెంట్ పిన్నింటి చంద్రమౌళి, కోశాధికారి తట్టికాల వెంకటరమణ, న్యాయ సలహా దారులు చందక చిన్ని ప్రభాకర్ (చిన్ని) మంత్రి రమణమూర్తి, సంగం రెడ్డి సాయి, గంటి రెడ్డి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత భూహక్కు పత్రాల పంపిణీ



విశాలాంధ్ర - గజపతి నగరం : గజపతినగరం మండలంలోని నారాయణ గజపతి రాజపురంలో లబ్ధిదారులకు జగనన్న శాశ్వత భూ హక్కు పత్రాలను గజపతినగరం సర్పంచ్ నరవ కొండమ్మ ఉప సర్పంచ్ కర్రి రామునాయుడు బుధవారం అందజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో మంత్రి రమణ పాల్గొన్నారు.

టీడీపీలో భారీగా చేరికలు

విశాలాంధ్ర - గజపతి నగరం : గజపతినగరం నియోజక వర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్యాలట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు సమక్షంలో బుధవారం వైయస్సార్ పార్టీ నాయకులు పలువురు ప్రజా ప్రతినిధులు తెలుగుదేశం పార్టీలో చేరారు మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు టిడిపి నేతలు బొడ్డు రాము చప్ప చంద్రశేఖర్ బంగారు నాయుడు తదితరులు పాల్గొన్నారు.